
శుభవాస్తు వారి

# పడకగది - వాస్తు

వాస్తు శాస్త్రరీత్యా పడకగదులు - వాటి నిర్మాణాలు

రచన:

- సురేష్



అంకితం



భక్తి ప్రపత్తులతో...
శ్రీశైలం మల్లికార్జున స్వామికి, మాతా భ్రమరాంబికాదేవిలకు...

– సురేష్

## కృతజ్ఞతలు

1. వాస్తు శాస్త్ర రీత్యా పడక గది అను పుస్తకమును వ్రాయమని ఆలోచన ఇచ్చి ప్రోత్సహించిన తారాదర్శిని ఛీఫ్ ఎడిటర్ శ్రీ శ్రీనివాస్ గారికి (బెంగుళూరు),
2. పుస్తకం వ్రాయడమనేది ఎంత కష్టమో రచయితలకు మాత్రమే తెలుస్తుంది. పుస్తకం వ్రాయు సమయంలో ఇతర ఆలోచనలు ఏమీ ఉండకూడదు. ప్రశాంత వాతావరణం కలిగివుండాలి. వేరే ఏ వ్యవహారాలు దరిచేరనీయ రాదు. మనం సన్యాసులం కాదు. సంసారులం. అనేక సమస్యలు మనకు ఉంటాయి. ఈ పుస్తక తయారీకి నాకు ముమ్మూర్తులా, అనేక విధాలా సహాయమొనరించి ఈ పుస్తకాన్ని మీ ముందుకు తేవడానికి మనస్ఫూర్తిగా, హృదయ పూర్వకంగా తగిన సహాయ సహకారములను అందించి ఈ పుస్తక విడుదలకు సహకరించి, నా అభివృద్ధిని హృదయపూర్వకంగా కాంక్షించి, అన్ని విధాలా సహాయం ఒనరించిన శ్రీ మెడికుర్తి శ్రీహరి, (దుబాయ్) వారికి,
3. బెంగుళూరు మహానగరం నందలి కాంక్రీట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఛైర్మన్ శ్రీ విజయ భాస్కర్ రెడ్డి గారికి మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారికి,
4. ఈ పుస్తక రచనలో, కొన్ని గంభీరమైన విషయాలలో ఏ మాత్రం సమయం లేకపోయినా పూర్తి సహాయ సహకారములు అందించిన నా ఆత్మీయుడు శ్రీ టి.నాగరాజు (అమెరికా) గారికి,
5. ఈ పుస్తక తయారీలో సహకారం అందించిన ఇంజనీరు శ్రీ కృష్ణభట్, నారాయణ భట్ (ఉడిపి, కర్ణాటక) వారికి, గంటలు కొద్దీ ఫోన్ ద్వారా ఈ పుస్తకముపై చర్చించి విమర్శ, సద్విమర్శలు కావించి ఆకృతిని ఏర్పర్చిన సుబ్రమణ్య మాష్టారు రిటైర్డ్ (కొయంబత్తూరు) వారికి,
6. వృత్తినే దైవంగా భావించి తమ సహాయ సహకారములు మనస్ఫూర్తిగా అందించి ప్రజల సేవలో తనూ ఒక భాగమైన మా ప్రియ డి.టి.పి. ఆపరేటర్ చిరంజీవి షేక్షావలికి,

## ప్రత్యేక కృతజ్ఞతలు

పూర్వకాలం రాజులు రచయితలను ప్రోత్సహించి పోషించేవారు. నేడు రచయితలకు పోషణ కరువై రచనలు రావాలంటేనే కష్టమైపోతున్నది. రాజులాగా బాధ్యత తీసుకొని నన్ను శతాధా ప్రోత్సహిస్తున్న **మీకు...**

# ముందుమాట

ముంబాయి మహా నగరంలో డబ్బుంటే లెక్కలేని ఒక ఆసామి చరిత్ర. వీరు గృహం కోసం దరిదాపుగా 10 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారు. వీరి పడకగదికి కోటి రూపాయల పై మేరకు ఖర్చు అయినది. దీనిని బట్టే వీరి పడకగది ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవాస్తు రీత్యా జరిగిన నిర్మాణంతో వీరు చెప్పుకోలేనటువంటి సమస్యలతో నరకయాతన అనుభవించి, భారీ నష్టాలను చవిచూసి ఎంత నాశనం కావాలో అంత నాశనమయ్యారు. వీరి పడకగది గురించి చాలా సూక్ష్మంగా లోపలి పేజీలలో వ్రాయడం జరిగింది. వీరి గురించి పూర్తి విషయాలు వ్రాయడం వల్ల అసలుకే మూలుగుతున్న వీరిపై కొబ్బరి బొండాం వేసినట్లు ఉండకూడదనే ఉద్దేశ్యంతో సూక్ష్మ విధానమును పాటించడం జరిగింది.

వాస్తు శాస్త్ర రీత్యా పడక గది నిర్మాణం అను పుస్తకమును వ్రాయాలనే ఆలోచన నాకు రాలేదు. ఈ ఆలోచనను సృష్టించి ఒక రూపమునకు తెచ్చి నన్ను ప్రోత్సహించిన తారదర్శిని ఛీప్ ఎడిటర్ శ్రీనివాస్ గారు ఈ పుస్తకంపై అనేక రీతులా ఆలోచనలను కలిగించారు. తర్వాత కృష్ణభట్, రాజానరేందర్, సుబ్రమణ్య మాష్టారులతో నేను సంప్రదింపులు జరిపినప్పుడు చక్కగా ప్రోత్సహించారు. ఈ పుస్తకం తయారైందంటే కేవలము వీరి ప్రోత్సాహము అనుకోవచ్చు.

వాస్తు శాస్త్ర రీత్యా పడక గది నిర్మాణము పుస్తకము వ్రాయాలంటే చిన్న విషయం కాదు. వాస్తు శాస్త్రం యొక్క లోతు పాతులను స్పృశించాలి. ఎన్నో చర్చలు జరగాలి. ప్రజలకు అర్ధమయ్యే రీతిలో సరళమైన బాషను వాడాలి. ఇవన్నీ చిన్న విషయాలు కాదు. పుస్తకమును రచించు రచయితలకు రచన యొక్క కష్టనష్టం బాగా తెలుస్తుంది. ఇతరులకు అర్ధం కావాలంటే కష్టమనే చెప్పాలి.

పడక గది నిర్మాణము వాస్తు శాస్త్ర రీత్యా చేసుకుంటే ఏమి లేక చేసుకోకపోతే ఏమి అనే విషయం అత్యంత సాధారణంగా మన మనస్సుకు కలుగవచ్చును. అయితే ఈ పుస్తకము చదివిన తర్వాత వాస్తు శాస్త్రంలో పడక గదికి ఇంత విశిష్ట స్థానము ఉన్నదా అను విషయము మీకు తప్పకుండా స్ఫురణలోకి వస్తుంది. ఒక్క పడక గదికి ఇంత ప్రాధన్యము కలదా! అని తోచక మానదు.

ఈ పుస్తకము వల్ల కలుగు ఫలితములు ఎంతటి తృప్తిని అందించగలవో భవిష్యత్తులో మీకు అర్ధం కాగలదు. నేను వ్రాస్తున్న వాస్తు శాస్త్ర పుస్తకములను అత్యంత ప్రీతిగా కొంటూ నన్ను ప్రోత్సహిస్తున్న మీ అందరకూ ఈ పుస్తక రూపకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ధన్యవాదములు. మీకు అన్నింటా విజయం ప్రాప్తించాలని కోరుకుంటున్నాను.

ఈ పుస్తకమును తూర్పు దిశగా కూర్చొని చదవండి. తూర్పు దిశగా కూర్చొని చదవడం శాస్త్రరీత్యా మంచిది. మరియు ఈ పుస్తకము యందలి పటములు కూడా చక్కగా అర్ధమగును. ఇందులో గల పటములన్నియూ ఒక విధానమును ఆచరించి వేయడం జరిగినది. కావున తూర్పుదిశగా కూర్చొని ఈ పుస్తకమును చదవడం వలన పటములు, విషయము బాగా అర్ధం కాగలదు.

ఇక వాస్తు ప్రపంచంలోనికి ప్రయాణం మొదలుపెడదాం.

**రచయిత**

**- సురేష్**

## విషయ సూచిక


1. వాస్తు శాస్త్ర అవగాహన
2. వాస్తు గురించి క్లుప్తంగా
3. వాస్తులో శాస్త్రీయత ఉందా?
4. వాస్తు శాస్త్ర పురాణము
5. వాస్తు ఎవరికి పని చేస్తుంది
6. పంచ భూతాలు వివరణ
7. పరిసరాల వాస్తు
8. వాస్తు దోషాలు
9. వాస్తుపై విమర్శలు
10. విధి ఆడే ఆట
11. వాస్తు శాస్త్ర రీత్యా పడక గది
    - A. పడక గది
    - B. పడక ప్రాంతం
    - C . పడుకొను విధానము
    - D. బరువుల ప్రాంతములు
    - E. నడకలు
    - F. బాత్ రూమ్‌లు
    - G. బీరువాలు ఉంచు ప్రాంతములు
    - H. అటకలు
    - I. ఎత్తు - పల్లములు
12. కిటికీలు
13. వెంటిలేటర్లు
14. ర్యాక్‌లు
15. టి.వి.లు ఉంచు స్థానం
16. సోఫా సెట్లు ఉంచు స్థానము
17. డ్రస్సింగ్ పోర్షన్
18. ద్వారములు

19. వైశాల్యములు

20. గదుల వాడకము

21. లెట్రీన్‌ను ఎలా ఏర్పాటు చేసుకోవాలి

22. ఈశాన్యంలో బెడ్‌రూం ఉండవచ్చునా?

23. తలను ఏ దిక్కుగా ఉంచి పడుకోవాలి

24. బెడ్‌రూం ఫ్లోరింగ్

25. అద్భుతమైన పడకగదులు

26. ఒక ప్రశ్న - సమాధానము

27. వాస్తు చూసేవారికి కొన్ని సలహాలు

28. నన్ను ఎలా సంప్రదించాలి !

29. గృహములో ఇతర ప్రాంత పడక గదులు

29. వాస్తు సిద్ధాంతి రుసుము 200/- మాత్రమే

30. పద్ధతి (సిస్టమ్)

31. కిం కర్తవ్యం

32. గౌరవనీయులైన ప్రభుత్వాలకు విజ్ఞప్తి

33. దయచేసి చెట్లు పెంచండి

34. రక్తదానం చేయండి, ప్రాణాలు కాపాడండి

35. ప్రయోగాలు చేస్తున్నారా! జాగ్రత్త

36. ప్రత్యేకమైన వ్యక్తులు

37. ప్రపంచంలోనే అతిపెద్ద వాస్తు వెబ్‌సైట్

38. కాశ్మీర్ ప్రోగ్రామ్

39. తులసి ప్రాసస్త్యము

40. ఇతరములు

## వాస్తు శాస్త్ర అవగాహన

కొలిచిన వారికి కొలిచినంత, కోరిన వారికి కోరినంతలాగా ఆ భగవంతుని సృష్టిలోని ఒక శాస్త్రమే ఈ వాస్తు శాస్త్రము. నేటికీ వివిధ శాస్త్రాలలో నిష్ణాతులైన నిపుణులు సైతం వారు సాధించిన ఎన్నో విజయాలను పక్కన పెట్టి భగవంతుని శక్తిని ఎన్నో రీతులా తలుస్తున్నారు. ఉదాహరణకు మంచి పేరు సంపాదించుకున్న హృద్రోగ నిపుణులు డాక్టర్ అజయ్ శర్మ, ముంబాయి వారు ప్రతి ఒక్క విషయానికి భగవంతున్ని ముడి పెట్టరు. తన స్వశక్తిని సంపూర్ణంగా నమ్ముతారు. ఈయన నిపుణుడైన వైద్యులు. వీరి సంపాదన అంతా కోట్ల రూపాయల్లోనే వుంటుంది. చివరికి ఒక పేషెంట్ విషయంలో నాకు డాక్టర్ గారికి పెద్ద చర్చ జరిగినది. చివరికి డాక్టర్ గారు ఏ విషయమైనా భగవంతుని దయ లేనిది జరగదు అని ఒప్పుకోవలసి వచ్చింది. అలాగని రోగము వస్తే వైద్యున్ని సంప్రదించకుండా ఉండలేము కదా! మన పని మనదే. విధి పని విధిదే. ఈ డాక్టర్ గారికి వాస్తు శాస్త్రంపై ఎంత మాత్రమూ విశ్వాసము లేదు. రాలి పడేంత డబ్బు ఆయన దగ్గర వుంది. అయితే ఈయన గృహము నిర్మించే సమయంలో ఈయన సతీమణి గృహాన్ని వాస్తు శాస్త్ర రీత్యా నిర్మింప చేసింది. చివరికి సుదీర్ఘ చర్చ తర్వాత డాక్టర్ గారు వాస్తు శాస్త్ర ఔన్నత్యాన్ని గుర్తించారు. మరియు చివరికి ఒప్పుకున్నారు. ఏద్రైతేనేం వారికి మరియు నాకు దాదాపుగా రెండు గంటల సమయము వ్యర్థమైంది. డాక్టర్ గారు ఇంత సమయాన్ని మాటల కోసం మరియు ఇతర శాస్త్రం కోసం చర్చించడాన్ని డాక్టర్ గారి పి.ఎ. కూడా నమ్మలేక పోయారు. నేను బయటకు వచ్చే సమయంలో పి.ఎ.గారు నాతో ఒక మాట మాట్లాడుతూ ఇంత బిజీ డాక్టర్ ఇంత సమయాన్ని వ్యర్థం చేయడము నా అనుభవములో ఇదే మొదటిసారని తెలిపారు.

దీన్ని బట్టి మనకు ఒక విషయము అర్థమవుతుంది. నమ్మని విద్యావంతుల ముందు కూడా చర్చ సాగడము జరిగితే వాస్తు శాస్త్ర ఔన్నత్యం తప్పకుండా బయటకు వస్తుంది. ఈ వాస్తు శాస్త్రం నిరూపితమైనది. నమ్మిన వారికి, నమ్మని వారికి ఎవరికైననూ శాస్త్రం తప్పకుండా పని చేస్తుంది. నమ్మకంతో శాస్త్రమునకు పని లేదు. ఎంత మందిని నమ్మించగలము, లేక నమ్మించ లేము అనే విషయము ప్రక్కన పెడితే వ్యక్తిగతంగా ఎంత మందిని కలిసి వారిని ఒప్పించగలము మరియు వారిచే వాస్తు శాస్త్రాన్ని పాటింప చేయగలము అనే విషయము విపరీతమైన సమయ వ్యర్థాన్ని కలిగి ఉన్నది. మనకున్న సమయము చాలా తక్కువ. ప్రతి క్షణము వాడుకోవాలి. ధనాన్ని వ్యర్థం చేసినా సంపాదన చేసుకోవచ్చు. కానీ కోల్పోయిన సమయాన్ని మాత్రం వెనుకకు తెచ్చుకోలేము, తిరిగి సంపాదించలేము. అందుకే వాస్తు శాస్త్రము అంటే నమ్మని వారి గురించి కాసేపు పక్కన పెడదాము. ప్రస్తుతము మనము విజ్ఞులైన మీలాంటి వారితో మాత్రమే ముందుకు వెళ్లాలని నిర్ణయించుకుందాము.

వాస్తు శాస్త్రంను పాటిస్తే మనకు ఏమైనా ప్రయోజనము ఉందా? అనే విషయము చాలా మంది మదిలో తొలుస్తూ వుంటుంది. వాస్తు పాటిస్తే ఎంత వరకు భాగుపడగలము. లాభమేమిటి. దీనివల్ల ధన నష్టము ఎంత వుంటుంది. ఇత్యాది విషయాలను ఆలోచన చేస్తే....

వాస్తు పాటించడం వల్ల మీకు మనశ్శాంతి జీవితము లభిస్తుంది. మీరు చేయు పనుల్లో అభివృద్ధి కనిపిస్తుంది. ప్రపంచంలోనే కుబేరులంతటి ధనవంతులు సైతం మనశ్శాంతిని కోల్పోయి వివిధ రకాలైన సమస్యలతో బాధ పడుతున్నారు. వీరికి కావలసింది ధనమో, భవంతులో, ఆస్థులో కాదు, మనశ్శాంతి కావాలి. ఇటువంటి వారు వాస్తు శాస్త్ర రీత్యా నిర్మాణమైన గృహములో నివసిస్తే వీరికి తప్పకుండా మనశ్శాంతి ఏర్పడుతుంది.

ఒక కుటుంబంలో ముగ్గురు కుమారులు వున్నారు. వారు ఉన్న గృహము వాస్తు శాస్త్ర రీత్యా నిర్మింపబడలేదు. ముగ్గురు కుమారులు సోమరులై బజారులు తిరగడం పోకిరీలుగా తయారు కావడము,

జులాయి పనులు చేయడము, సమయమును వ్యర్థంగా గడపడము జరుగుతుంటుంది. అయితే వీరి మనస్సులో ఒక భావన మాత్రమూ మిగిలిపోయి వుంటుంది. చాలా మంది ఏదో ఒక వ్యాపారమో, ఉద్యోగమో, వృత్తి ద్వారానో అభివృద్ధి చెందుతూ వున్నారు. మేమెందుకు ఇలా అయిపోయాము అని మదన పడుతూ వుంటారు. ఇటువంటి వారి గృహము వాస్తు శాస్త్ర రీత్యా సవరణ కావిస్తే వారి కోరికలు తప్పకుండా తీరుతాయి. జీవన భృతి లభిస్తుంది. పెంకి తనం పోయి సమాజంలో బాధ్యత గల పౌరులుగా జీవనాన్ని కొనసాగిస్తారు. ఇది వాస్తు చేసే పని.

వాస్తు శాస్త్ర రీత్యా గృహాన్ని నిర్మింప చేసుకుంటే ఎవరు ఏ పనిలో వున్నా వారికి అభివృద్ధి తప్పకుండా కానవస్తుంది. ఈ విషయాన్ని మనము ప్రత్యేకించి దృష్టిలో వుంచుకొని మన గృహాలను వాస్తు శాస్త్ర రీత్యా నిర్మాణము కావించుకోవడము ఉత్తతమమని తెలుసుకోవడము ఉపయోగిస్తుంది.

వాస్తు శాస్త్రంపై పూర్తిగా అవగాహన కలగాలంటే 1, 2 కాగితాల వల్ల సులభ సాధ్యం కాదనే విషయము మీకు స్పష్టంగా తెలుసును. అయినా మనమిక్కడ ఓ చిన్న ప్రయత్నాన్ని చేశాము.

పుస్తకము చేతిలో పట్టుకున్న తర్వాత ఆద్యంతము ఉత్సాహంగా చదివేలా రచయిత జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రత్యేకించి పుస్తకమంతయూ శాస్త్రంపైననే నడుస్తూ వుంటే చదువు వారికి కాస్త ఇబ్బందిగా వుండవచ్చు లేదా బోర్ కొట్టడములాగా ఉండవచ్చు. దీన్ని దృష్టిలో ఉంచుకొని **'శుభవాస్తు'** పుస్తకమును రచించడము జరిగినది. అందుకే కాబోలు ఊహించిన దాని కన్నా ఎన్నో రెట్లు **'శుభవాస్తు'** పుస్తకాలు అమ్ముడు పోయాయి. చదివిన వారందరూ అనేక రీతుల్లో పొగడటం జరిగినది. వెయ్యికి ఒకరిద్దరు మాత్రం పుస్తక రచన నచ్చలేదని తెలిపారు. సహజంగా పదికి ఒకరు లేదా ఇద్దరు పుస్తకాన్ని నచ్చకపోవచ్చు. అయితే మీరెంతో ఇష్టపడే **'శుభవాస్తు'** వాస్తు పుస్తకానికి వెయ్యికి ఒకరు లేదా ఇద్దరు అసంతృప్తిని తెలియ పరిచారు. అయితే ఈ అసంతృప్తి అనునది చాలా తక్కువ మోతాదులో వుండడము గమనించదగ్గ విషయము. ఎక్కువ శాతము ప్రజలు మాత్రం ఒక విషయాన్ని చాలా స్పష్టంగా తెలిపారు. అదేమిటంటే 527 పేజీలు గల పుస్తకాన్ని ఇంత తక్కువ ధరలో ఎలా ఇచ్చారని మరియు విషయము చాలా స్పష్టంగా అర్థమైందని ధన్యవాదములు తెలుపుకున్నారు. ఇంతకంటే ఏ రచయితకైనా ఇంకేమి కావాలి. ప్రతి రోజూ మనము తినే ఆహారంలో ఒక రోజు అయిననూ ఉప్పు లేదా కారము ఎక్కువ తక్కువ కావడము జరగదా! అలాగని ప్రతి దినమూ ఆహారాన్ని త్యజిస్తున్నామా? పుస్తకము అన్న తర్వాత ఒక విమర్శకుడైనా వుండడము మంచిదని నా భావన.

## వాస్తు గురించి క్లుప్తంగా

పూర్వ కాలం అనగా రాజుల కాలం నుంచే వాస్తు వాడుకలో ఉంది. అయితే అప్పట్లో ఇప్పుడున్నంత సమాచార విప్లవం లేదు. కేవలం రాజులు, చక్రవర్తులు, ధనవంతులు మాత్రమే వారికి సమాచారం అందే అవకాశం ఎక్కువగా ఉన్నందువల్ల ఈ వాస్తు గురించి తెలుసుకొని పాటించడం జరిగింది. మిగిలిన జనులు ఈ అవకాశాన్ని వాడుకోలేక పోయారు. అయితే కాలగర్భంలో ఎన్నో మార్పులు సంభవించి రాజులు, రాజ్యాలు పోయాయి. ప్రజాపరిపాలనలు వచ్చాయి. దీనివల్ల ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యం లభించింది. ఇది ఒక కారణము, తరువాత సమాచార విప్లవం వల్ల ప్రజలందరికి వాస్తు గురించి పరిచయమయింది. అసలు వాస్తు అంటే ఏమిటి ? ఇది తెలుసుకోవడానికి ముందు పంచభూతాల గురించి కాస్త మనకు అవగాహన కలగాల్సి ఉంది. ఈ పంచభూతాల గురించి తరువాత పేజీలలో తెలుసుకుందాము. ఒక స్థలము గాని ఒక నిర్మాణము గాని వాస్తురీత్యా ఉన్నట్లయితే ఆ స్థలములోగాని,

ఆ నిర్మాణములో గాని ఉన్నవారు అభివృద్ధి చెందగలరు. వాస్తుపట్టు లేని గృహము ఆ ఇంట నివసించువారికి అభివృద్ధిని కలిగించడం ఎంతో కష్టము. ఇక్కడ ముందుగా వాస్తు అనే పదానికి సరైన నిర్వచనము ఇవ్వడము చాలామందికి కష్టముగా ఉంది. ఉదాహరణకు 'కష్టము' అనే పదానికి అర్థము బాధ, నొప్పి అని చెప్పుకోవచ్చు. అలాగే వాస్తు అనే పదానికి సరైన నిర్వచనము ఇవ్వవలసి ఉంది. ఇక్కడ నావరకు నా నిర్వచనము వాస్తు అంటే **"అభివృద్ధికి అనుకూలమైన నిర్మాణము".** ఇంకొక నిర్వచనము కూడా ఇస్తున్నాను. **"మనశ్శాంతిని ప్రసాదించే నిర్మాణము".** అనగా వాస్తు రీత్యా నిర్మించిన గృహమునందలి నివసించు వారికి కలిగించే మానసిక ప్రశాంతత.

మానసిక ప్రశాంతత లేని వారికి ఎన్ని ఉన్నా ఏమీ లేనట్లే. మనస్సు ప్రశాంతంగా ఉన్నవారి కన్నా గొప్పవారెవరు ! ధనము ఎప్పటికీ మానసిక శాంతిని ఇవ్వలేకపోవచ్చు. ప్రతి ఒక్కదాన్ని ధనముతో కొనలేము. ధనముతో కొనలేనివి ఎన్నో ఉన్నాయి. ఉదా: అమ్మ ప్రేమ. తల్లి ప్రేమ అన్నిటికన్నా స్వచ్ఛమైనది. ముఖ్యంగా వాస్తు చేసే పని ఏమంటే తృప్తికరమైన జీవితాన్ని మీకు అందించే పనిని తను తీసుకుంటుంది. ఉదా: ఒక కుటుంబంలో ఒక వ్యక్తి కలెక్టర్ కావాలని ఎంతో ఆశపడి అహర్నిశలూ శ్రమించి చదువుకుంటాడు. ఇటువంటి వ్యక్తి వాస్తుశాస్త్ర రీత్యా నిర్మాణమైన ఒక గృహంలో వున్నప్పుడు అతని కోరికలు ఫలించేలా ఆ గృహం యందు గల వాస్తు అతనికి సహాయం చేసి విజయాన్ని అందించును.

ఒక వ్యాపారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి స్పెక్యులేషన్‌కు సిద్ధమవుతాడు. మంచి వాస్తు పట్టుగల గృహము యందు ఈ వ్యాపారి వున్నచో అతనికి ఏ మాత్రం నష్టం రానీయక లాభం వచ్చే లాగున ఆ గృహము యందలి వాస్తు అతనికి సహకరిస్తుంది. ప్రజలకు ఇంతకంటే ఇంకేం కావాలి?

మంచి వాస్తు పట్టు గల గృహం యందు నివశించు గృహస్థులకు ఉన్నతమైన జీవితాన్ని అందించి, సంఘములో కీర్తి ప్రతిష్ఠలు లభించేలా చేసి మనశ్శాంతి జీవనాన్ని ప్రసాదిస్తుంది. అంతేగానీ వాస్తు పట్టుగల గృహం యందు నివశించు వారు మహారాజులౌతారనో లేదా ప్రెసిడెంట్ అవుతారనో చెప్పడం సరైన పద్ధతి కాదు.

కొందరు వాస్తు అనేది లేదని వాదిస్తారు. వారికి నేను సూచించేది ఒకటే. ఎలాగూ గృహం నిర్మిస్తున్నారు కదా. నిర్మించేదేదో వాస్తు శాస్త్రరీత్యా నిర్మాణం కావించండి. దీని వల్ల మీకొచ్చే నష్టం అంటూ ఏమీ ఉండదు. వాస్తు శాస్త్రరీత్యా గృహ నిర్మాణం జరిగినప్పుడు కుటుంబ సభ్యులకు మానసిక శాంతి పుష్కలంగా లభిస్తుంది. ఈ విషయాన్ని గుర్తుంచుకొని వాస్తుశాస్త్రరీత్యా నిర్మాణాలు సాగించాలని నా సలహా, విజ్ఞప్తి.

# పరిసరాల వాస్తు

వాస్తులో పరిసరాల వాస్తుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఒక్కోసారి గృహము వాస్తురీత్యా నిర్మించుకున్నను, పరిసరాల వాస్తు సరైనదిగా లేనట్లయితే ఆ గృహమునందలి నివసించువారు ఉత్తమ ఫలితాలు పొందడం కష్టము. ఈ పరిసరాలవాస్తు ఎంతో అనుభవజ్ఞుడైన వాస్తు సిద్ధాంతి మాత్రం చక్కగా తెలుపగలడు. నా అనుభవములో పరిసరాల వాస్తు సరిగా లేకుండా గృహము మాత్రము వాస్తురీత్యా నిర్మించుకున్న గృహముల యందలి యజమానులు కాస్త దెబ్బతినడం గమనించడమైనది.

పరిసరాల వాస్తు అంటే ఏమిటి ? మన ఇంటి ప్రహారీ తరువాత బయట స్థలముపై ఉన్న శుభ, అశుభ వాస్తు ప్రభావములను పరిసరాల వాస్తు అంటారు. ఒక్క మాటగా చెప్పాలంటే ప్రతి స్థలముపై వాస్తు ప్రభావము ఉంటుంది. దానిని ఆనుకున్న గృహాలపై ఆ ప్రభావము తప్పనిసరిగా ఉంటుంది. ఒకవేళ పరిసరాల వాస్తు అశుభకరంగా ఉన్నప్పుడు మన గృహముయందలి వాస్తు సరిగా లేకపోయినట్లయితే పది సంవత్సరాలలో ఏర్పడే నష్టము ఒక్క సంవత్సరములోనే ఏర్పడుతుంది. అదే పరిసరాల వాస్తు సరిగా లేకుండా మన గృహము మాత్రము వాస్తురీత్యా నిర్మించు కున్నట్లయితే జరుగబోయే నష్టాన్ని ఎంతో ఎక్కువ కాలంపాటు ఆపేశక్తి ఉంటుంది. ఒకవేళ మన గృహమునకు మంచి వాస్తు పట్టు ఉన్నట్లయితే పరిసరాల వాస్తు సరిగా లేకపోయినా నష్టాలను ఆపుతూ లాభాల దిశగా మన గృహము ముందుకు సాగే అవకాశం ఎక్కువ. ఈ విషయంగా ఇంకా విపులంగా సంపూర్ణంగా సంభాషించుకుందాము. పరిసరాల వాస్తు గురించి తెలుసుకొనే ముందుగా పంచభూతాల గురించి తెలుసుకోవలసి ఉంటుంది. ఈ పంచ భూతాల సమపాళ్ళ సాన్నిహిత్య రూపమే వాస్తు మరియు పరిసర వాస్తు. అంతటి గొప్ప ప్రాధాన్యతను పంచభూతాలు వాస్తు విషయంలో ఆక్రమించాయి. పంచభూతాల సమపాళ్ళ నిర్మాణం లేనిదే వాస్తు, పరిసరవాస్తు లేదు. అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త ఒక గృహమును మరియు గృహ పరిసరాలను గమనించగానే ఆ ఇంటివారి జాతకాన్ని చెప్పే పరిజ్ఞానాన్ని కలిగిఉంటాడు. భవిష్యత్తులో ఆ ఇంటి వారికి జరుగబోయే పరిణామాలను కూడా చెప్పగలిగే పరిజ్ఞానాన్ని కలిగిఉంటాడు. పరిసర వాస్తు సరిగా ఉండి గృహ వాస్తు కూడా సరిగా ఉంటే వారికి పట్టిందల్లా బంగారమే. గృహస్తులు ఈ విషయంగా ఒకసారి బాగా ఆలోచించుకుని మంచి పరిజ్ఞానము కలిగిన వాస్తు సిద్ధాంతిద్వారా మీ గృహమును పరిశీలింప జేయించుకుంటే అన్ని విధాలా గృహస్తులు సంతోషంగానూ, మంచి అభివృద్ధిని, ఆనందాన్ని పొందగలరు. మీ పిల్లలు మంచి అభివృద్ధిలోకి రాగలరు. అందుకే మంచి పరిజ్ఞానము గల వాస్తు సిద్ధాంతి ముందుగా గృహమునకు వచ్చినప్పుడు తన పరిశీలనలలో ముఖ్య భాగంగా పరిసర వాస్తును గమనించడం జరుగుతుంది. చాలామంది వాస్తు శాస్త్రజ్ఞులు గృహ పరిసర వాస్తును గమనించకనే ఇంటి వాస్తును చెప్పడం జరుగుతున్నది. ఇది పూర్తిగా తప్పు. అందువల్లనే రాత్రిళ్ళు వాస్తు చూడకూడదని పెద్దల ఉవాచ. రాత్రిళ్ళు పరిసరాలు వెలుగులేని కారణంగా సరిగా కనిపించవు. కావున ఎన్నో పొరపాట్లు జరిగే అవకాశం ఉంటుంది. అందువల్లనే రాత్రిళ్ళు వాస్తు చూడరాదని కట్టడి చేశారు. ఈ మాట చెప్పితే వినరని, ఓ నమ్మకము మరియు మూఢనమ్మకము కింద రాత్రిళ్ళు వాస్తు చూడరాదనే నిబంధనను ఏర్పరచారు. అందుకే పెద్దల మాట చద్దన్నం మూట అంటారు.

పరిసరవాస్తు గురించి నాకు జరిగిన ఒక అనుభవాన్ని చెప్తాను. మధ్యప్రదేశ్ రాజధాని అయిన భోపాల్ నందు ఒక గృహాన్ని పరిశీలించడం జరిగింది. పెద్దగా వాస్తు బలం ఆ ఇంటికి లేదు. అయితే బృహత్తరంగా ఆ ఇంటి వారు అభివృద్ధి చెందడం జరుగుతున్నది. రాత్రిళ్ళు చూడడం వద్దన్ననూ ఆ ఇంటి బావమరిది నన్ను బలవంతంగా చూడాలని పిలుచుకు వెళ్ళినందువల్ల తప్పనిసరై చూడడం జరిగింది. ఇల్లు పశ్చిమ సింహద్వారం, ఉధృతంగా వారి అభివృద్ధిని చూశాను. ఇంటిని గమనించడం జరిగింది.

పరిసరవాస్తు రాత్రిళ్ళు కారణంగా గమనించడానికి వీలులేక పోయింది. ఇక రాత్రంతా సరిగా నిద్రలేదు. ఏ కారణం చేత ఆ ఇంటికి అంత ధనం వస్తోంది. పిల్లలు అంత అభివృద్ధి సాధిస్తున్నారు. కలత నిద్రతో రాత్రి గడిపేశాను. తెల్లవారు ఝామునే ఐదింటికే నిద్ర లేచి నా క్లయింట్ అయిన బావమరిది ఇంటికెళ్ళి, నిద్రలేపి మీ బావ గారింటికి వెళదామని తెలిపినాను. అతను నోరెళ్ళబెట్టుకొని ఆశ్చర్యంగా చూడసాగాడు. ఇంత తెల్లవారు ఝామునే అంత అవసరంగా చూడవలసిన అవసరం ఎందుకు అని అడగడం జరిగింది. గృహాన్ని ఇంకొకసారి గమనించాలని తెలిపినాను. పరిసరవాస్తు గురించి అతని వద్ద ప్రస్తావించలేదు. కారణం చాలామందికి పరిసర వాస్తు తెలియక పోవడమే. కాఫీ కార్యక్రమం అయ్యాక ఆదరా బాదరా వారి బావగారింటికి వెళ్ళడం జరిగింది. వెళ్ళడం వెళ్ళడం కారణాన్ని వెతకసాగాను. తప్పనిసరిగా ఈ ఇంటికి ఈశాన్యం శుభకరంగా ఉండాలి. వెంటనే ఇంటి వెనుక భాగానికి వెళ్ళి గమనించాను మరియు మేడపైకి వెళ్ళాను. ఇంకేముంది ఆశ్చర్యకరంగా ఆ ఇంటికి ఈశాన్య వీధిపోటు ఉన్నది. అంతటితో రాత్రంతా బడిన బాధ, బడలిక, వేదనతీరి ఆనందం ఆక్రమించింది. అందుకే రాత్రిళ్ళు వాస్తు చూడరాదని ఋషులు శాస్త్రములలో వక్కాణించారు.

## వాస్తు దోషాలు

వాస్తు దోషాలనేవి ఈ విధంగా ఉంటాయి. అప్పులు చేయడం, అప్పులు అధికం కావడం, అప్పులు తీర్చడం కోసమై కొత్త అప్పులు చేయడం, జీవిత పర్యంతము సంపాదన చేసినా తీరని అప్పులు, క్రుంగిపోవడాలు, ఆత్మహత్యలు, ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించడం, టెన్షన్లు, మానసిక క్షోభ, తీరని వ్యధ, గలాటాలు, కొట్లాటలు, కుటుంబంలో బేజారెత్తించే కలహాలు, భార్యాభర్తల జగడములు, పిల్లలకు విద్య సరిగా రాకపోవడం, పిల్లలు ఎదగకపోవడం, పిల్లలు పుట్టక పోవడం, మరణించడం లేదా అంగవైకల్య జననం, రోగాలు, వ్యాపారాలు సరిగా జరగక పోవడం, పెట్టుబడిపై కనీస వడ్డీ కూడా గిట్టకపోవడం, మానసిక వ్యాకులత, భాగస్థుల సమస్యలు, వ్యవహారాలు, భయంకరమైన రోగాలు, అనారోగ్యాలు, క్యాన్సరు, ఎయిడ్స్, పక్షవాతం, గుండె పోటు, రక్తహీనత, భయం భయంగా ఉండడం, అవమానాలు, బికారి కావడం, సన్యాసం పుచ్చుకోవడం, పిచ్చి పట్టడం, కాని పనుల కోసం పోరాడటం, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం, తప్పుడు పనులు చేయడం, దొరికి పోవడం, వ్యభిచరించడం, ఇతర స్త్రీలపై విపరీతమైన కామ ప్రకోపాలు, ఇంటి ఇల్లాలిపై విసుగు – కోపం, అసహ్యం, కుటుంబ సభ్యుల మధ్యలో ఒకరిపై ఒకరు కీడు చేసుకోవాలని తలచడం, దాడులు చేసుకోవడం, చంపుకోవడాలు, హత్య కావింప బడటం, హత్యలు చేయడం.

దొంగతనాలు, అగ్ని ప్రమాదాలు, అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు, చర్మ వ్యాధులు, ఉద్యోగం లభించకపోవడం, విదేశాలకు వెళ్ళాలన్నా వెళ్ళలేక పోవడం, ఇతరత్రా.

**ఆడపిల్లల విషయంలో :** ఇతరులను ప్రేమించడం, లేచిపోవడం, పెళ్ళి అయిన తరువాత పూర్వ ప్రేమికునితో కులకడం, పుట్టింటికి చేరుకోవడం, పుట్టింటి వారికి బరువు కావడం, మెట్టినింట కష్టాలు ఎదుర్కొని, భర్త బలవంతంచే పుట్టినింటివారిని పీడించడం.

పై దోషాలను వాస్తురీత్యా సవరించుకోవచ్చు.

నమ్మండి నమ్మకపోండి, ఇలాంటివి ప్రపంచంలో జరుగుతాయా అనే సంఘటనలు కూడా నా అనుభవములో చూడటమైనది. అక్షర రూపంగా వాటిని వ్రాయలేను. అసహ్య కరమైన సంఘటనలను వ్రాయడం మంచిది కాదనే ఉద్దేశ్యంతో అక్షర రూపం చేయలేదు. అయితే వారింట వాస్తు దోషాలు సవరించిన తరువాత అటువంటివి భవిష్యత్తులో జరుగకపోవడం నిజంగా వాస్తు గొప్పతనమే. భగవంతుడు మనకిచ్చిన ఈ వాస్తు

సవరణల అవకాశానికి మనస్ఫూర్తిగా, హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

రెండవది పరిశోధనలు చేసి ఎన్నో సమస్యలకు పరిష్కారాలు సూచించిన వాస్తు శాస్త్రవేత్తలకు కూడా మనస్ఫూర్తిగా, హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. ఈ పరిశోధనలు ఇంతటితో ఆగక బాగా ఎక్కువగా చేసి ప్రజలకు వాటి ఫలములను ఇంతకు ముందులాగే అందించాల్సిందిగా నా హృదయ పూర్వక ప్రార్థన.

ప్రజలకు ఓ ముఖ్య గమనిక ఏమంటే వాస్తు పనిచేస్తుందా లేదా అనే విషయం ప్రక్కన పెట్టి ఏ నిర్మాణమునైనా వాస్తురీత్యా నిర్మించుకోవాలని, తద్వారా అందరూ ఆనందంగా ఉండాలని నా అభిమతము.

## వాస్తుపై విమర్శలు

సాధారణంగా విద్యావంతులు ఏ విషయాన్ని ఒక పట్టాన నమ్మరు. వీరికి ప్రతి ఒక విషయమూ శాస్త్రీయంగా ఉండాలి. వీరికి ఏ శాస్త్రముపై నైనా శాస్త్రీయత కనిపించకపోతే దానిని నమ్మకపోగా, విమర్శకూడా చేస్తారు. ఇందులో ఎవరిలోపమూ లేదు. ఇది మంచి పద్ధతి కూడాను. వీరు విమర్శ చేయడం వాస్తు శాస్త్రాన్ని శాస్త్రీయము అనే విషయాన్ని వాస్తుశాస్త్ర శాస్త్రజ్ఞులు నిరూపించడం కూడా జరిగింది. అందుకే ఈనాడు విద్యావంతులు ముఖ్యంగా ఎందరో డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు ఇంకా పెద్ద క్యాడర్‌లో ఉండే ప్రభుత్వ అధికారులు తమ ఇళ్ళను నిర్మించుకొనే సమయంలో వాస్తు శాస్త్రాన్ని గమనించి పరిపక్వత పొందిన వాస్తు శాస్త్రవేత్త చేత తమ ఇంటిప్లానులను పరిశీలింపచేయించుకొని నిర్మాణము కొనసాగిస్తున్నారు. ఇది ఎంతో ఆనందించదగ్గ విషయము. ఈ విషయము మీతో సంభాషించుచుండగా నాకు ఒక ఉదాహరణ గుర్తుకొచ్చింది.

1. కేరళయందలి కొట్టాయంలో ఒకరు వాస్తు చూడాలని పిలిచినప్పుడు అక్కడికి వెళ్ళడం జరిగింది. లాడ్జ్ వాకిలి వేస్తుండగా, నాకు వేలు తగిలి రక్తం గడ్డకట్టింది. నొప్పి ఎక్కువ ఉండడంతో నన్ను పిలుచుకు వెళ్ళిన పార్టీవారు నేను వద్దన్నా వినకుండా బలవంతంగా ఒక పెద్ద డాక్టరు వద్దకు పిలుచుకువెళ్ళారు. డాక్టరు నా వేలిని పరీక్షచేసి మందు వేసి కట్టుకడుతూ మీరు ఏంచేస్తారు అని అడిగాడు. నేను వాస్తు సిద్ధాంతిని అని చెప్పాను. అతను వెంటనే వాస్తు అంతా ఫార్సు అని చెప్పాడు. వాస్తు, గీస్తు అనేదంతా ఏమీ లేదు. ఇది అమాయకులను మోసం చేయడం తప్ప ఇంకేంలేదని చెప్పాడు. న్యాయవాది వృత్తి చేస్తున్న మీరే ఇటువంటి పని చేయడం ఏమన్నా బాగుందా! ఇకపై మీ పద్ధతులు మార్చుకోండి లేదా అవమానాల పాలవుతారు అని నాకు సలహా ఇచ్చాడు. ఆయనతో కాసేపు వాదించాను. వాస్తు శాస్త్ర శాస్త్రీయతాన్ని ఆయన ముందరపెట్టి వాదనకు దిగాను. నేను మాట్లాడే ఇంగ్లీషుకు ముగ్ధుడైయ్యాడే గానీ నా వాస్తు శాస్త్రీయతను మాత్రం ఒప్పుకోలేదు. సరే ఇంక చేసేదేముంది. చిట్ట చివరగా ఒక నిర్ణయానికి వచ్చి మీ ఇంటికి వెళాదాము, మీ కుటుంబ సభ్యుల ఫ్యూచర్ ఏమి అని నేను చెప్పగలను అని చెప్పాను. రెండు సంవత్సరాల క్రితం ఒక పెద్ద భవంతిని నిర్మించుకున్నాడు. క్రింద నర్సింగ్‌హోం, పైన ఇల్లు. ఆఖరికి నర్సింగ్ హోం, ఇల్లు చూపించ లేదు. నాకెటువంటి వీక్‌నెస్ లేవు. నేను యం.డి.డాక్టర్‌ను, ఈ వాస్తు గీస్తు అంతా మోసం. అందుకే నేను మీకు చూపించను అన్నాడు. సరే చేసేదేముంది, అరగంట డాక్టర్‌తో బిగ్గరగా వాదించాను మీ మాటను వెనక్కి తీసుకొమ్మని. తరువాత లాడ్జ్ రూంకి వెళ్ళిపోయాను.


ఇంకా కొట్టాయంలో నాకు రెండు రోజుల పని ఉంది. మరుసటి రోజు ఉదయం ఒకసారి చెక్‌అప్‌కు రమ్మని చెప్పినందువల్ల నేను ఉదయం 10గంIIలకు హాస్పిటల్‌కు వెళ్ళాను. నన్ను చూడగనే “హై సిద్ధాంతి హౌ ఆర్ యు, మై వైఫ్ ఈజ్ ఇంటరెస్టెడ్ టు షో అవర్ నర్సింగ్‌హోం అండ్ హౌస్ టుయు.

టుడే మార్నింగ్ వుయ్ బోత్ డిస్కస్డ్ అబవుట్ వాస్తు అండ్ షి సజెస్ట్ మి టు వెరిఫై అవర్ హౌస్ విత్ యు" (సిద్ధాంతిగారు భాగున్నారా, మా ఆవిడ శ్రద్ధ చూపించడం వల్ల మీకు ఇల్లు, నర్సింగ్‌హోం చూపించాలని అనుకున్నాను. ఈ దినం ఉదయం మేమిద్దరం వాస్తు గురించి మాట్లాడుకున్నాం, ఇంటిని, నర్సింగ్‌హోంని చూపించమని నాకు తెలిపినందువల్ల మీకు చూపించాలని నిర్ణయించుకున్నాను) అని చెప్పాడు.


డాక్టర్ నర్స్‌ని పిలిచి వచ్చిన పేషంట్లను కాసేపు కూర్చోమని, ఒక అరగంట మమ్మల్ని డిస్టర్బ్ చేయవద్దని నర్సుకు చెప్పి నన్ను మేడపైకి పిలుచుకెళ్ళాడు. ముందుగా తన భార్యకు నన్ను పరిచయం చేశాడు. ఆమె సాదరంగా ఇంటిలోనికి ఆహ్వానించింది. ముందుగా క్షమాపణలు కోరింది. ఎందుకు అని నేను అడిగాను. నిన్నటి దినం డాక్టరుగారికి మీకు వాస్తు విషయంగా వాదన వచ్చిందట కదా! మీరు నొచ్చుకొని లాడ్జికి వెళ్ళారని డాక్టర్‌గారు నాకు తెలిపినందువల్ల మీకు సారీ చెపుతున్నాను అంది. ముందుగా స్నాక్స్, కాఫీ తీసుకున్న తరువాత మాత్రమే లోనికి వెళదామని కండీషన్ పెట్టి అవి ముగించిన తరువాత ఇంటి పరిశీలనకు లోనికి వెళ్ళడం జరిగింది. ఇంటిని మొత్తం గమనించడం జరిగినది. వారికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి అని తెలిపినారు. సరే, అబ్బాయి విషయం జాగ్రత్త అని చెప్పాను. ప్రమాదకరమైన స్థలాలకు అబ్బాయిని పంపవద్దని తెలపడం జరిగింది. ఉదాహరణకు ఈతకు, కారు డ్రైవింగ్ నేర్చుకోవడానికి, పెద్ద మేడలు ఎక్కకుండా తదితర పనులు చేయకుండా చూసుకోమని తెలపడం జరిగినది. ఓ పక్క డాక్టర్ గారు పగలబడి నవ్వారు నా మాటలు విని. అయితే డాక్టర్ గారి భార్య మాత్రం ఆలోచనలోపడి దీనికి పరిష్కారం గురించి అడిగినారు. నేను పరిష్కారం చెప్పబోయేంతలోపే డాక్టర్ గారు మధ్యలో అడ్డు తగిలి ఇటువంటి భయాలు పెట్టడమేనా మీ పని! అందుకే ఇటువంటివి నాకు అసహ్యకరమని డాక్టర్ నాపై కాస్త ఏవగింపుతోనే మాట్లాడాడు. డాక్టర్ గారి భార్య ఎంతగా కూర్చోమని చెపుతున్నా నేను క్రిందకు రావడం జరిగింది. నాపని చూసు కోవడానికి నేను బయటకి వెళ్ళేలోపే డాక్టర్ గారి భార్య కిందికి వచ్చి, బలవంతంగా మరీ నన్ను మేడపైకి తీసుకువెళ్ళింది. డాక్టర్ ఎప్పుడూ ఇలాగే అన్ని విషయాలలోనూ ఉంటారు. మీరేమీఅనుకోకుండా మాకు పరిష్కారం చూపించి వెళ్ళండని కోరింది. వెంటనే లోపలినుండి డాక్టర్ "గెట్ హిమ్ అవుట్" అని కేక వేశారు. అంత మాట అనిపించుకున్న తరువాత ఒక క్షణం కూడా అక్కడ ఉంటానా ! వెంటనే లేచాను. డాక్టర్ గారి భార్య నా ఫీజు కింద అడగకపోయిననూ రెండువేలు ఇవ్వడానికి వచ్చింది.

అ డబ్బును తిరస్కరించి మర్యాదగా ఆమెతో, "ఇంత అవమానం జరిగిన తరువాత కూడా ఇక్కడ ఒక క్షణం కూడా ఉండను, మీరు వద్దు మీ డబ్బు వద్దు" అని కాస్త కోపంగా వెళ్ళిపోయాను. ఇది జరిగిన ఆరు నెలల తరువాత డాక్టర్ ఫోన్ చేసి, ముందుగా క్షమాపణ కోరుకొని ఒక్కసారి కేరళకు రండి, మీరు ఎందులో వచ్చినా ఖర్చు భరించుకుంటాను అని వేడుకున్నాడు. ఏం జరిగింది అన్న తరువాత ఒక నిముషం వెక్కి వెక్కి ఏడవడం జరిగింది. అంత పెద్ద డాక్టరు ఏడుపు విన్న తరువాత చలించి పోయాను. కాస్త అనునయంగా మాట్లాడాను. కొద్దిగా కోలుకున్న తరువాత తన కుమారుడు ఇతర స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళి చనిపోయాడని, ఇది జరిగి 10 రోజులవుతోందని పూర్తిగా కుటుంబమంతా దుఃఖపూరితంగా ఉన్నామని, మీ మాట పెడచెవిన పెట్టినందుకు, మిమ్మల్ని అవమానించినందుకు నాకు తగిన శాస్తి జరిగిందని బొంగురు పోయిన కంఠంతో, గద్గద స్వరంతో చెప్పాడు. సరే కాసేపు మాట్లాడిన తరువాత వీలు చూసుకొని ఈసారి వస్తానని తెలిపినాను. అదంతా ఏమీ లేదు, వెంటనే, తక్షణమే, ఇప్పుడే, ఉన్నపళంగా బయలుదేరి రమ్మని తన భార్య పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉందని, నా విషయంలో విపరీతమైన కోపంతో ఉంది, ఎవరెంత చెప్పినా వినడంలేదు, నిన్న రాత్రి ఆత్మహత్యా ప్రయత్నం చేసింది,

ఇక అయ్యింది అయ్యిందని మిమ్మల్ని పిలిపిస్తానని తెలిపిన తరువాత కొద్దిగా నా విషయంలో నెమ్మదించింది. మీరు ఇక్కడున్నట్లుగా రావాలని కోరడం, నేను వెంటనే వెళ్లడం జరిగింది.




పై ప్లాను గమనించారు గదా ! ఆ ఇంటికి ఈశాన్యం కోల్పోయింది. దక్షిణ నైఋతి తలుపు. తూర్పు భాగంలో ఖాళీ లేదు. పశ్చిమ, దక్షిణ భాగం కాంపౌండు. అబ్బాయి విషయం చెప్పడంతోనే నన్ను లేగ్గొట్టి బయటకు పంపాడు. ఇంకా ఈ ఇంటికి జరగాల్సిన దోషాలు, తతంగాలు చాలా ఉన్నాయి. అవన్నీ చెప్పనీయకనే నన్ను బయటకు పంపారపుడు. ఈ ఇంటికి సూచించన మార్పులు:




ఒకసారి పై ప్లానును గమనించండి. కోల్పోయిన ఈశాన్య భాగాన్ని పక్కింటి వారితో మాట్లాడి కొనడం జరిగింది. విపరీతంగా ఉన్న పశ్చిమ, దక్షిణ ఖాళీ ప్రదేశాలను షాపులు కట్టి మరియు షాపుల పైన క్లాంపెక్సులు కట్టి తగ్గించడం జరిగింది. ఇక ఇంటికి షాపులకు మధ్యలో బలమైన వృక్షాలు నాటించడం జరిగింది. దక్షిణ నైఋతి ద్వారములు తీసివేయించి, దక్షిణ ఆగ్నేయ దిక్కుగా మార్చడం జరిగింది. ఈశాన్య భాగంలో బోర్ వేయడం, నీటి గుంత ఏర్పాటు చేయడం జరిగింది. ఎటువంటి పరిస్థితులలోను ఇల్లు మారనని డాక్టర్ చెప్పారు. అందువల్ల ఉన్నంతలోనే మార్పులు చూపాను.

రెండు ప్లానులలోను లోపల భాగాలు చూపించలేదు. కారణం ఎక్కువ రూములు, హాళ్ళు, ఆపరేషన్ థియేటర్లు ఉన్నందువల్ల అంతపెద్ద ప్లాను ఇక్కడ అవసరం లేదు కాబట్టి అవన్నీ చూపించలేదు.

నాస్తికులు చాలామంది వాస్తు నమ్మరు. నమ్మినా నమ్మకపోయినా వాస్తు పనిచేస్తుంది. ఇది మాయ, మంత్రం కాదు. ఇది ఒక శాస్త్రీయమే. విమర్శకులు విమర్శ చేస్తూనే ఉంటారు. అయితే వాస్తు వల్ల ఉపయోగం లేకపోతే ఇన్ని కోట్ల మంది వాస్తును ఎందుకు పాటిస్తున్నారు ? ఉదాహరణకు ఎన్నో ప్రైవేట్

వ్యాపార సంస్థలు మంచి లాభాలతో ముందుకు వెళుతున్నాయి. వీరందరూ వాస్తును పాటిస్తారు. అదే వాస్తు పాటించని ప్రభుత్వ సంస్థలు కుంటుబడి ఎంతగా డీలా పడిపోవడం మీరు గమనిస్తూనే ఉన్నారు గదా!

## విధి ఆడే ఆట

2005 సం॥ డిసెంబర్ 1వ తారీఖున నేను కర్నూల్ జిల్లా యందలి ఒక పట్టణానికి వాస్తు చూడటానికి వెళ్లి వుంటిని. నాతో వాస్తు చూపించుకున్న వ్యక్తి స్నేహితుడు కూడా తన గృహమునకు కూడా వాస్తు చూపించుకునేందుకు పిలుచుకు వెళ్లడం జరిగింది. ఆ గృహమునకు వాయవ్య వీధిపోటు గలదు. ఆ గృహము యందు ఆ గృహస్థుడు రెండు సంవత్సరాల నుంచి నివాసముంటున్నాడు. గృహము అంతయు పరిశీలించడము జరిగినది. ఆయనకు నేను చెప్పిన మాట ఒక్కటే. వీలైతే ఈ దినం లోపే ఇల్లు మారమని చెప్పాను. అనుకూలం లేకపోతే రేపటి దినమైనా ఇల్లు మారమని చెప్పాను. ఆయన ఆశ్చర్యపోయి మీరెందుకు ఇలా చెబుతున్నారో మాకు అర్థం కాలేదు. ఈ ఇల్లు మంచిదని ఇక్కడి వాస్తు శాస్త్రవేత్త చెప్పారు. ఉన్నట్లుండి ఇల్లు మారమంటే ఎలా మారేది అని చెప్పెను. కిరాయి గృహము కావున దానికి సవరణలు కావించడానికి యజమాని ఒప్పుకోలేదు. దాదాపుగా గంట సమయం చర్చ జరిగింది. నా మాట ఒకటే ఇల్లు మారమని చెప్పాను. కానీ ఈ గృహస్థుని నోటి వెంట వచ్చిన మాట ఏమిటంటే ఇక్కడి వాళ్ల కన్నా మీరు గొప్ప వాళ్లా, ఏదో ఇంటిలో వ్యవహారాలు, బయట తలకాయ నొప్పులు వున్నాయని సమయానికి మా స్నేహితుని ఇంటికి వచ్చారు కదా అని పిలిచాను, నమస్కారం ఇక దయచేయండి అని తెలిపినాడు. చేసేదేముంది ఆయన క్షేమం కోరుతూ ఇంకోసారి చెప్పడానికి ప్రయత్నించాను. మొఖం విసుగ్గా పెట్టడంతో నేను చేసేది ఏమీ లేక నన్ను వాస్తు పిలిచిన గృహస్థునితో పాటు వెళ్లి పోయాను.

కరాఖండిగా ఉన్న విషయమంతయూ నన్ను పిలిపించిన వ్యక్తికి ఆయన ఇంటి వాస్తు గురించి చెప్పాను. అతను మూర్ఖుడు, మొండి వాడు చెబితే వినేవాడు కాదు సార్ మనము ఏం చేయగలం, అతని కర్మ అతను పడుతాడు అని ఆవేదన చెందెను.

డిసెంబర్ 17వ తారీఖు రాత్రి వాయవ్య వీధిపోటు గల గృహస్థుని అన్నను ప్రత్యర్థులు తలపై ఇనుప రాడ్లతో కొట్టి చంపి వేశారు. దురదృష్టవశాత్తు ఆ కేసు వాయవ్య వీధిపోటు గల గృహం యందలి కిరాయికి గల వ్యక్తిపై పడెను. నాలుగు నెలల జైలువాసం, భారీ ధన నష్టము సంభవించెను. జరిగిన సంఘటనకు నా కీర్తి ఇనుమడించిన మాట పక్కన పెడితే హృదయము అంతా బాధతో నిండిపోయేను. చెప్పినను వినక పోయనే ఎంత పని జరిగింది అని ఎంతో నొప్పికి నా మనస్సు గురి అయింది.

తలరాతలు మార్చడం ఎంత కష్టమో మనం తెలుసుకోవాలి. విధి ఆడే నాటకములో మనము పాత్రులము. ఎప్పుడూ మనములను ఆడించడానికి విధి ప్రయత్నం చేస్తూనే వుంటుంది. దాని నుంచి బయట పడేందుకు మనము ఏ మార్గాలు కలవో అన్ని మార్గాలను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకొని జాగ్రత్తలను పాటించాలి. లేనిచో అనేక బాధలకు గురి కాగలము.

విధి ఆడించే ఆటలలో మనము ఎలా ఇరుక్కు పోగలం. విధి ఎలా మనలను మ్రింగుతుంది. దానికి ఎంత వరకు శక్తి గలదు. విధిని ఎదుర్కోవాలంటే మన చేతిలో ఉన్న ఆయుధాలు ఏమిటి,

ప్రముఖ మఠాధిపతులు, పీఠాధిపతు లను భవిష్యత్తు చెప్పమని అడిగినప్పుడు ఎంతో సూక్ష్మంగా భవిష్యత్తును గురించి తెలుపుదురు. ఆ సమయంలో వారు ప్రదర్శించే హావ భావాలు అత్యంత ప్రముఖము. వారు చెప్పిన మాట తూచా తప్పకుండా జరగడం కద్దు. మనము వినడంలో పొరపాటు వుంటుంది. అంతేకానీ వారు చెప్పడంలో పొరపాటు అనేది వుండదు. ఉదా: మైసూరు నందు గల దత్తపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ

సచ్చిదానంద స్వామిజీ దగ్గరకు ఓ తెలిసిన వ్యక్తి వెళ్లి "స్వయాన నాన్న తమ్ముడే శత్రువని ఆయనచే పీడింపబడుతున్నానని, ప్రస్తుతము నాకు పెళ్లి కుదిరింది ఎలా కార్యము నెగ్గుతుందో ఏమోనని భవిష్యత్తు చెప్పమని స్వాముల వారిని ప్రార్థించెను. స్వాముల వారు చెప్పిన మాట ఇది. "మూడు ముళ్లు వేయి నరకుడు పోతాడు". ఈయనకు స్వాములు వారు చెప్పింది ఏమీ అర్థము కాలేదు. అంతకు మించి స్వాముల వారు ఏ మాట చెప్పలేదు. దిగులుగా ఇంటి ముఖం పట్టెను. ఇతని పెళ్లి అయింది. మూడు నెలల్లోపే దీపావళి పండుగకు అత్తవారి ఇంటికి ప్రయాణమయ్యేను. ఆ రోజు నరక చతుర్థశి. ప్రయాణమయ్యే సమయానికి ఒక వార్త. శత్రువు యాక్సిడెంట్‌లో మరణించాడు. అప్పుడు ఈయనకు స్వామిజీ చెప్పిన మాట అర్థమయ్యేను. నరకుడు పోతాడు అన్న మాటకు అర్థము అప్పుడు తెలిసినది.

విధి అత్యంత బలీయమైనది. దీని శక్తి అపారం. తనకు అప్పజెప్పిన కార్యములు ఎలాగైనా సాధించుకునే తెలివితేటలు గలది. చదరంగంలో ఎన్ని కాంప్లికేషన్స్ (స్టెప్స్) ఉన్నాయో నేటికీ మానవుడు కనుక్కోలేక పోతున్నాడు. గడులు 64 మాత్రమే. ఈ 64 గడుల మర్మమే మనకు, మనం సృష్టించిన కంప్యూటర్లకు నేటికీ అంతం తెలియదు. మనిషిని కంప్యూటర్ ఓడిస్తున్నది కంప్యూటర్‌ను మనిషి ఓడిస్తున్నాడు. ఒక శాస్త్రవేత్తల గుంపు ఈ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన చదరంగపు కంప్యూటర్‌ను కనిపెట్టాలని ప్రయత్నించి సఫలం అయ్యింది. ఈ కంప్యూటర్ ఒక క్షణమునకు ఒక కోటి 68 లక్షల స్టెప్స్‌ను ఆలోచన చేసి బేరీజు వేసుకుంటుంది. అయితే చిత్రం ఏమిటంటే ఇటువంటి కంప్యూటర్‌ను రష్యాకు చెందిన ఓ చదరంగపు నిపుణుడు ఓడగొట్టాడు. చూశారా మనిషి సృష్టించిన ఒక కంప్యూటర్‌కే ఇన్ని తెలివి తేటలు వుంటే మనిషిని సృష్టించిన మహాశక్తికి ఇంకెన్ని తెలివి తేటలు వుండాలి.

ఏ రూపంలో, ఏ దారిలో ఎప్పుడు ఎలా ఎక్కడ ఎవ్వరిచే, ఎవ్వరితో దేనితో, ఏ సమయంలో, ఏ రకంగా, ఏ ప్రాంతంలో విధి దెబ్బ తీస్తుందో తెలియదు. దాన్ని ఎదుర్కోవాలంటే మన దగ్గర ఉన్న ఆయుధాలు ఏమిటి.

ఈ ఆయుధాలలో మొదటిది దైవ ప్రార్థన, రెండవది వాస్తు శాస్త్ర సహాయము, మూడవది జోతిష్య శాస్త్ర సహాయము. నా వరకుగా నా అనుభవమున తెలిసిన విషయాలను మీకు తెలపడమైనది. గృహము యందలి వాస్తును మనం పాటించ గలం. పాటించే అవకాశము వుంది. ఇంట సవరణలు కావించవచ్చు. కానీ ఇంటి బయట వాస్తు విషయంలో మనము నిష్ప్రయోజకులం. **అదే పరిసర వాస్తు అదియే విధి, మన తలరాత.** విధి చేతిలోని ఆయుధము. దీన్ని మనము ఎదుర్కోవాలి.

**విధి మనిషిని ఎలా దెబ్బ తీస్తుంది :-** ఈ విషయంలో నేను చాలా మందితో చర్చ సాగించాను. తర్వాత కొందరు పండితులను కూడా కలిసి చర్చించడము జరిగినది. చివరికి దీని విషయంలో ఒక అవగాహనకు వచ్చాను. విధి తన పని తాను చేస్తుంది. ఏమి అడ్డం పెట్టినా తన పని మాత్రము ఆపకుండా ముందుకు వెళ్తుంది. మరి దీని చేతి నుంచి బయటకు పడే మార్గం లేదా? దీని చేతిలోని ఆయుధాలు ఏమిటి?

ఒక వ్యక్తి పేరు నాగభూషణ. ఈయనకు చెడు దశ మొదలైంది. అయితే వ్యాపారము అద్భుతముగా జరుగుతున్నది. ధనము బాగా కూడబెట్టాడు. ఈయన చెడు దశలో ఈయన అప్పుల పాలు కావాలి. పైగా అవమానాల పాలు కావాలి. ఎలాగైతేనేం ఈయన జాతకాలు ముందుగానే చూపించు కోవడము జరిగినది. ఈయన ఊరు బీదర్. వాస్తు శాస్త్ర గొప్పతనాన్ని విని ఒక ప్రముఖ వాస్తు శాస్త్రవేత్తను హైదరాబాద్ నుంచి పిలిపించుకుని స్థలం చూపించి గృహానికి ప్లాన్ వేయించుకొని అద్భుతమైన నిర్మాణము కావించారు. అన్నీ భాగున్నాయి. అంతా భాగుంది. ఇప్పుడు 'విధి'కి ఒక బాధ్యత అప్పజెప్పబడినది. అది ఏమంటే నాగభూషణ అప్పులు పాలై అవమానాలు పొందాలి. 'విధి' ఇతన్ని ఎలా దొరకబుచ్చు కోవాలి. తన బాధ్యత నెరవేర్చడానికి

'విధి' నాగభూషణం ఇంటికి బయలుదేరి వెళ్లింది. అయితే అక్కడ అంతయూ వాస్తు చక్కగా ఇమిడి వున్నది. అతన్ని ఎలా అప్పుల పాలు చేయాలో వెంటనే యోచించింది. అతని ఇంటిలో ఏ దోషమూ లేదు. ఏ చిన్నపాటి దోషము ఉన్ననూ దాన్ని ఆసరా చేసుకొని తన బాధ్యతను నిర్వహించడానికి 'విధి' సిద్ధ పడుతుంది. నాగభూషణానికి జూన్ 1వ తేదీ నుంచే జాతక రీత్యా చాలా చెడ్డ సమయము మొదలైంది. అక్టోబర్ అయిననూ అతని పరిస్థితులు ఏ తొందరా లేదు. ఎంతో భాగుంది. కారణం అతను వుంటున్న గృహము యొక్క వాస్తు పట్టు. అప్పుడు విధి పరిసర వాస్తు ఆయుధాన్ని నాగభూషణ గృహముపై ప్రయోగించినది. నాగభూషణం గృహానికి దక్షిణ వైపున గల గృహము యజమాని తన పాత గృహమును పడగొట్టి కొత్తది కట్టాలని తలచి గృహాన్ని పడగొట్టెను. సమయానికి అతను నిర్ణయించిన సమయము దాటి పోయెను. అతనికి రావలసిన సొమ్ము రాక గృహ నిర్మాణము ఆపి వేసెను. ఇంకేముంది 'విధి'కి తన బాధ్యత నెరవేర్చుకునే అవకాశం బాగా లభించింది. దక్షిణము ఖాళీ స్థలాన్ని ఆసరాగా చేసుకొని నాగభూషణాన్ని అప్పుల పాటు చేయడం ప్రారంభించింది. అంత వరకు నాగభూషణం గారికి ఉధృతంగా జరుగుతున్న వ్యాపారం సరిగా జరుగకపోవడము, విపరీతమైన కాంపిటీషన్ పెరిగి లాభాలు ఘోరంగా తగ్గి పోయెను. సమయానికి గుమాస్త ఒక ముఖ్యమైన విషయంలో మోసం చేసి పెద్ద మొత్తంతో ఉడాయించెను. ఇతను కొన్న షేర్లు అన్నియూ అర్థ శేర్‌లు ఆయెను. అంతా పోయా. భార్య ఆరోగ్యము నాశనమాయె. ఆరోగ్యము నెలబెట్టడం కోసము లక్షలు గుమ్మరించెను. అప్పుల పాలు అయ్యెను. అప్పులు ఉంటే అవమానాలు అవెందుకవే తోడనే వస్తాయి కదా. మానసిక క్షోభ, తీరని వ్యధ.

'విధి' కర్తవ్యం ముగిసింది.

పరిసర వాస్తు 'విధి' చేతిలో ఒక ముఖ్య ఆయుధము. అందుకే భగవంతుని నిర్ణయాన్ని మార్చడం అసాధ్యము. మహా శక్తి కలిగిన 'విధి' చేత నుండి బయట పడే ఉపాయము లేదు అని చెప్ప కోవచ్చును. అయితే మానవ ప్రయత్నంగా ఉన్న ఒకే ఒక ఉపాయము వాస్తు. గృహములోనైతే అత్యంత చక్కగా, జాగ్రత్తగా వాస్తు శాస్త్ర సహాయాన్ని పొంది గృహ నిర్మాణమును కావించుకోగలము. గృహము బయట గల పరిసర వాస్తును ఎలా మార్చుకోగలము.

పరిసర వాస్తు అంటే 'విధి'.

విధే పరిసర వాస్తు.

భగవంతుని ప్రార్థన ద్వారా 'విధి' శక్తిని తగ్గించుకోవచ్చును. ఇంకో ఉపాయము ఏమంటే మన గృహములో మంచి వాస్తును పాటించినచో గృహ వాస్తు బలం కూడా పెరుగుతూ వుండి మనల్ని కాపాడుతూ వుండును.

పరిసర వాస్తులో అత్యంత శక్తి వంతమైనది వీధిపోటు.

మంచి వీధిపోటు గల గృహము లభించడము ఆషామాషీ వ్యవహారం కాదు. ఒకవేళ మీకంటూ ఈశాన్యము వీధిపోటు గల గృహము లభించింది అని అనుకుందాము. దీని అర్థము ఏమంటే చాలా మంచి రోజులు ముందు ముందు మీకు వస్తున్నాయని తెలుసుకోవాలి. చెడు వీధిపోటు గల గృహము మీకు లభించిందంటే చెడ్డ కాలము ముందుందని తెలుసుకొని జాగ్రత్తలు వహించాలి. 'విధి' గురించి తెలుసుకోవడము కూడా ఒకసారి మంచిది కాదనిపిస్తుంది. దాని పనికి అడ్డు తగిలిన వారిని సైతం తొలగించే శక్తి కూడా దానికి కలదు. అందుకేనేమో చాలా మంది వాస్తు శాస్త్రవేత్తల పరిస్థితులు అంత భాగుండవు. మనకు 'విధి' నుంచి బయట పడడానికి తెలిసినది ఒక్క మార్గము మాత్రమే. అదే 'విధి'కి సవాలక్ష మార్గాలు తెలుసు. తన కర్తవ్యాన్ని ముగించడము కోసము 'విధి' తనకు నచ్చిన మార్గాన్ని ఉపయోగించుకొని తన కార్యం తను చేస్తుంది.

# వాస్తు శాస్త్ర రీత్యా పడక గది

వెంకట స్వామి అను ఓ వాస్తు శాస్త్రవేత్త. నేను వ్రాసిన పుస్తకాలలో పడక గదికి ప్రాముఖ్యతను ఇవ్వడము చూసి, ఇంత ప్రాముఖ్యతను పడక గదికి ఇవ్వాల్సిన అవసరమేమిటని అడిగాడు. ఆ ఒక్క మాటకు మూడు గంటల చర్చ 10 మంది జనం, చివరికి చర్చలో పడక గదికి వాస్తు ప్రాముఖ్యతను ఇవ్వడం ముఖ్యమని, అక్కడ వున్న వారందరూ పడక గదిని తప్పనిసరిగా శాస్త్ర ప్రమాణంతో నిర్మించుకోవాలని తెలపడము జరిగినది. ఏదైతేనేం ఈ శాస్త్రవేత్త తన మాటను వెనక్కు తీసుకున్నాడు మరియు పడక గది ప్రాముఖ్యతను మనస్పూర్తిగా ఒప్పుకున్నాడు. చర్చలో పాల్గొన్న 10 మంది జనానికి వాస్తు శాస్త్ర అవగాహన బాగా కలదు. చర్చలో అనేక లోతుపాతు విషయాలు వచ్చాయి. వాస్తు శాస్త్రం యొక్క లోపలి పొరలను వెలికి తీయడము జరిగింది. చివరికి అందరూ పడక గది యొక్క ప్రాముఖ్యతను సుస్పష్టంగా ఒప్పుకోవడము జరిగింది.

నేను మొదటి నుంచి వాస్తు శాస్త్రంలో పడక గదికి విశిష్ట ప్రాధాన్యతను కల్పించాను. కారణం అమృతం యొక్క విలువ తెలియకపోయినా అది ఎంతో విలువైదని మన మనస్సుకు తెలుసు. అమృతమంతటి విలువను మనం పడక గదికి ఇవ్వాలి.

పడక గదికి ప్రత్యేకమైన ప్రాధాన్యతను ఎందుకు ఇవ్వాలో ముందు పేజీలలో వివరంగా తెలుసుకుందాము. దీనికి ముందుగా వాస్తు శాస్త్రం గురించి ఇది ఎలా పని చేస్తుందో గురించి మనము తెలుసుకోవడము విషయ రీత్యా ప్రాధాన్యతను సంతరించుకున్నది.

వాస్తు శాస్త్రంను పూర్వకాలం ఋషులు ఎందరో రచించడము జరిగినది. పడకగదికి ప్రాముఖ్యతను ఇస్తూ శాస్త్ర రచనలను ఋషులు కూడా కావించారు. పడక గదికి ఎందుకు ప్రత్యేక విలువను ఇవ్వాలి. ఆ అవసరం ఏమిటి అను విషయాలు పూర్తీగా తెలుసుకోవలసిన అవసరం మనకు కలదు.

20 సంవత్సరాల క్రితం జీవన విధానమునకు మరియు ప్రస్తుత కాల జీవన విధానమునకు తేడా విపరీతముగా కలదు. ఆనాడు ఇంత తాపత్రయపడి మరియు ఇంత వేగవంతంగా సంపాదన చేసెడివారు కాదు. నేడు మానవుని జీవన విధానము పూర్తీగా మార్పు చెందినది. వేగము ప్రధానమైనది. ఒక్కోసారి గొప్ప మేధావులకు, విద్యావంతులకు సైతం ఈ వేగమును అందుకోవడము చాలా కష్టసాధ్యమవుతున్నది. ఎలా బ్రతకాలో అర్థం కావడం లేదు. భవిష్యత్తును ఎలా భద్రత కలిగిన రీతిలో మలుచుకోవాలో అసలుకే అర్థం కావడం లేదు. పూర్వం ఉద్యోగస్థుల కొరకు ప్రభుత్వ అధికారులే ప్రజల దగ్గరకు వచ్చి ఉద్యోగాలు ఇచ్చెడి వారు. తర్వాత కాలంలో ఉద్యోగాలు లభించడము గగనమైనది. ప్రస్తుత కాల పరిస్థితుల్లో ఉద్యోగం మాట ఎత్తడం కూడా అపురూపంగా భావన కలుగుతున్నది. ఉద్యోగం రావడం అనునది అసాధ్యముగా చాలా మందికి తోస్తున్నది. మరి పరిస్థితులు ఇలాగుంటే ఎలా బ్రతికేది. ఏ రీతిలో జీవనమును జరుపుకోవాలి. ఖర్చులు చూస్తే పెరుగుతూ వున్నాయి. ఆధాయం పెరగడం లేదు. ఖర్చులను ఎలా ఎదుర్కోవాలి. ఆధాయ వనరులు పెరిగినచో ఎంత ఖర్చునైననూ ఎదుర్కోవచ్చును. కానీ ఆధాయ వనరులు ఎలా పెంచుకోవాలో అసలుకు భోద పడటం లేదు.

జనం పెరిగి పెరిగీ స్థలాలు కరువవుతూ వున్నాయి. నగరాలలో స్థలముంటే చాలు అని ముందు కాలంలో అనుకునే వారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిలబడ్డానికే స్థలము లేదు. ఇక స్థలము ఎలా కొనాలి, ఆ స్థలములో గృహ నిర్మాణం ఎలా కావించాలో ఎంత మాత్రమూ అంచనాకు రావడం లేదు.

ఒకప్పుడు మోసగాళ్ల చేతిలో కొందరు మాత్రమే మోసపోయెడివారు. కాలం మారింది, ట్రెండు మారింది. ప్రస్తుతం మోసపోని వారు లేరేమో అని అనిపిస్తున్నది. అంతెందుకు ప్రస్తుతం మన ఖర్చులను ఎదుర్కోవాలంటే

ధర్మ సంపాదన సరిపోతుందా! మన హృదయంపై చేయ్యి వేసుకొని ఒక ప్రశ్నను అడిగితే సమాధానం అది తప్పకుండా సరిగా ఇస్తుంది. అది ఆ ప్రశ్న ఏమిటంటే ఇంత వరకు మనం ఎవరినీ, ఏ విధముగానూ మోసము చేయలేదా! ప్రస్తుత కాలంలో మోసం చేయ్యకుండా బ్రతకడం కష్టములాగా తోస్తున్నది. మన హృదయాలు నిజాయితీగా బ్రతుకును వెళ్లదీయమని ఘోషిస్తుంటాయి. అయితే కొందరు దుష్ట రాజకీయ నాయకుల పుణ్యమా అని ప్రస్తుత కాలములో నిజాయితీని, ధర్మమును చంపుకోవలసి వస్తున్న పరిస్థితులు అధికమవుతున్నాయి.

(ఇక్కడ ఒక విషయాన్ని మాట్లాడుకుందాం. అయితే విషయ రీత్యా అప్రస్తుతమైననూ వాస్తుకు మరియు నిజాయితీకి సంబంధించిన విషయం కావున ఒక కుటుంబ గాథను తెలుసుకోవడం అవసరమని తలచి మీ ముందుకు తీసుకు రావడమైనది. నింపాదిగా విసుగు లేకుండా చదువగలరు. నిజాయితీ మరియు వాస్తు గురించి తెలుసుకోబోతున్నారు.)

పాండురంగారావు గారు హైదరాబాద్ మహానగరంలో ఒక చిరుద్యోగి. ఈయనకు తన తల్లిదండ్రుల ద్వారా గృహముతో పాటు నిజాయితీ, నిబద్ధత, ధర్మ విధానము, పూర్తిగా అలబడ్డాయి. ప్రతి దినం భగవద్గీత పారాయణ చేయడి వారు. పరుల నుంచి కనీసమంటే ఒక్క పైసా కూడా అన్యాయంగా ఊహలో కూడా ఆశించెడివారు కాదు. ఈయనకు వచ్చే జీతంపై భార్య, తల్లి, ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్ల బ్రతకవలసి వుంది. 20 సంవత్సరాల క్రితం వారి కుటుంబం కష్టాలను చూడక ఉన్నంతలో హాయిగా తిని తిరిగెడి వారు. ప్రస్తుతం పిల్లలు పెద్దగా అయ్యారు. ఖర్చులు తడిసి మోపడయ్యాయి. జీతం పెరగలేదు. స్కూటర్పై వెళ్లితే పెట్రోల్ దండగని సైకిల్ పైన మాత్రమే పాండురంగారావు గారు ఆఫీసుకు వెళ్లెడి వారు. దినాలు గడుచుకొద్దీ కుటుంబ పోషణ కష్టమైనది. తల్లి అనారోగ్యం పాలుబడినది. పిల్లలు పెద్దగయ్యారు. భార్యకు మనోవ్యాకులత అధికమయ్యెను. ధైర్యంగా ఇంత కాలం ఎదురీదిన పాండురంగారావుకు భవిష్యత్తంతయూ అగమ్య గోచరమైనది. తన సంపాదన వల్ల కుటుంబం ఎటువంటి పరిస్థితుల్లోనూ ఎదగదు అను విషయం ఆయనకు పూర్తిగా అర్థం కావడానికి ఆలస్యమైనది. కూతుళ్లకు ఎలా పెళ్లి చేయాలో తెలియడం లేదు. కుమారున్ని ఎలా ఉద్యోగస్థున్ని చేయాలో అసలుకే అర్థం కావడం లేదు. దీనంతటికి కారణం విపరీతంగా పెరుగుతున్న ధరలు, ఖర్చులు, ఆధాయం పెరగకపోవడం. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకొనేంత వరకు ఈ కుటుంబాన్ని ఎలా నెగ్గుకు రావాలి. బ్రతుకును ఎలా ముందుకు లాగాలి ఇదే చింత.

లంచాలు తీసుకొమ్మని భార్య బలవంతం చేయడం ఎక్కువైనది. అక్రమ సంపాదన లేకపోతే కుటుంబ పోషణను చేయలేమని భార్య పదే పదే హెచ్చరించ సాగినది. ససేమీరా తాను లంచాలు ముట్టనని సార్ గట్టిగా తన భార్యతో వాదనకు దిగాడు. ఒకనాడు ప్రశాంతంగా తన భర్త ప్రక్క కూర్చోని లంచాలు తీసుకోకపోతే ఈ కుటుంబాన్ని ఎలా పోషిస్తారని, నేడు ఎంత మంది లంచాలు ముట్టకోకుండా బ్రతుకును వెల్లబుచ్చుతున్నారో తెలపమని, ఆడపిల్లల పెళ్లిళ్లు ఎలా చేయాలో తెలపండి, మగపిల్లవాడికి ఏ ఉద్యోగమూ లేకపోతే జులాయిగా తిరగడా అని స్వాంతనతో చిన్నపాటి ఓదార్పును మేళవించి భార్య చెప్పుకొచ్చింది. సార్ మాత్రం అన్నీ వింటారు, అన్నింటికీ తల ఊగొడతారు. అవునని, నిజమేనని ఒప్పుకుంటారు. కానీ చివరికి లంచాలకు వచ్చు సమయంలో మాత్రం అది తను చేయలేని పని అని ఖరాకండిగా భార్యకు తెలిపాడు. గుడ్లనీరు బయటకు వెళ్లగక్కుతూ జరజరామని భార్య కిందకు వెళ్లి పోయింది. ఎంత మాత్రమూ తోచని సార్ తలపట్టుకు కూర్చున్నాడు. తన భార్య చెబుతున్నది అక్షరాలా నిజమే. కానీ లంచాలు ముట్టకోవడం, అక్రమ సంపాదన తన వల్ల కాదు. తన కొలీగ్‌లు ఎందరో లంచాలు పుచ్చుకొని ఆనందంగా ఉంటున్నారు. అయితే తనకు మాత్రం అది అసాధ్యం. నాకు దేవుడే దిక్కు అనుకొని భగవత్ ధ్యానం చేసుకుంటూ నిద్ర రాకపోయిననూ కళ్లు మూసుకొని అలాగే పడుకుండి పోయాడు.

ఇలాగే దినాలు జరుగుతూ జరుగుతూ రెండు సంవత్సరాలు గడిచిన పిదప కుటుంబ పోషణ అధ్వాన్నమైయింది. ఆడపిల్లలు పూర్తిగా పెళ్లికి ఎదిగారు. అబ్బాయికి ఏదో ఒక ఉద్యోగం చూపించాల్సిన సమయం ఆసన్నమైంది. తన తల్లి ఆరోగ్యం పూర్తిగా దెబ్బ తినింది. భార్య పోరు భరించరానిది అయ్యింది. తనసాటి ఉద్యోగులు దిన దినానికి ఎదిగిపోసాగారు. కానీ తను మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా రోజు రోజుకు తీసికట్టులా జరుగుతున్నది. ఒకనొకనాడు భార్య భర్త చేయు ఆఫీసులోని ఇతర ఉద్యోగస్థుల దగ్గరకు వెళ్లి కుటుంబ పరిస్థితులన్నింటినీ పూసలు కుచ్చినట్లుగా వివరంగా తెలియజెప్పి తమ కుటుంబాన్ని ఆదుకొమ్మని ప్రాధేయపడింది. అంతట సాటి ఉద్యోగులందరూ ఒక మీటింగ్‌ను వేసుకొని ఆర్థిక సహాయం చేయ సంకల్పించి ఒక 10 వేల రూపాయలను జమ చేసి పాండురంగారావు గృహమునకు వెళ్లి ధనాన్ని అందజేయడానికి సిద్ధపడ్డారు. ఆ సొమ్ము ముట్టుకోవడానికి మనస్కరించని పాండు రంగారావు ధనాన్ని తిరస్కరించారు. సిగ్గుతో చచ్చిపోతున్నానని తన తలను ఎక్కడ పెట్టుకోవాలో తెలుపమని తన భార్యను అడిగి వచ్చిన వారందరికీ నమస్కారాలు పెట్టి అందరినీ బలవంతంగా బయటకు సాగనంపారు. ఇంతలో ధనాన్ని తీసుకోవడానికి భార్య ముందుకు వెళ్లగా నీకు డబ్బు కావాలో లేదా తాళి కావాలో తేల్చుకోమ్మని భర్త హెచ్చరించడంతో అడుగు ముందుకు వేయు ధైర్యం లేక భార్య కంటి నుంచి నీరు జల జలా రాలుతుండగా గృహములోనికి పరిగెత్తి పోయెను. వచ్చిన ఉద్యోగస్థుల్లో కొందరికి కళ్ల వెంబడి నీరు కూడా రావడం జరిగినది. పాండురంగారావు గారి నిజాయితీని వేన్నోళ్ల పొగుడుతూ అక్కడి నుంచి వెళ్లి పోయారు.

జరుగుతున్న సంఘటనలకు చలించిపోయిన పాండురంగారావు గారు ఒకనాడు ఆశ్చర్యకరమైన రీతిలో భార్య పోరు పడలేక లంచమును తీసుకోవడానికి సిద్ధ పడ్డాడు. ఆనాడు ఒక కాంట్రాక్టర్‌కు బిల్లు ఇవ్వవలసి వున్నది. నసుగుతూనే ఆ కాంట్రాక్టర్‌ను లంచము అడిగారు. మరుసటి దినము ఇస్తానని తెలిపిన ఆ కాంట్రాక్టర్ నమస్కారం పెట్టి వెళ్లి పోయాడు. ఇంటికి వచ్చి జరిగినది తన భార్యతో తెలిపాడు. అంతట ఆ ఇల్లాలు అప్పటికప్పుడు బయటకు పరుగెత్తుకు వెళ్లి సొజ్జ తీసుకు వచ్చి పాయసం చేసెను. గృహములో అందరికి కొసరి కొసరి ఇచ్చెను. ఇక కష్టాలు తీరెనని భర్త లంచాలు తీసుకోవడానికి సిద్ధ పడెనని ఆనందభరితురాలై ఎన్నో యేళ్ల తర్వాత భర్తకు దగ్గరకు తీసుకొని చుంబించెను.

ఉదయం తన భర్తకు హారతి ఇచ్చి వీధి చివరి దాకా వెళ్లి ధనముతో రమ్మని తెలిపి సాగనంపెను.

మనస్సు మనస్సులేని పాండురంగా రావు గారు తన జీవితము భ్రష్టు పట్టిపోయిందని తలచి ఇంతకాలము నిజాయితీని నమ్మి చెడిపోయానని, ఇక తను కూడా మారవలసిన సమయం ఆసన్నమైనదని తలచి ఆఫీసుకు వెళ్లి పోయెను.

మధ్యాహ్నం 12-30 గంటల సమయంలో బిల్లు కావలసిన కాంట్రాక్టర్ వచ్చెను. లంచం సొమ్ము తెచ్చారా అని అడిగితే తెచ్చానని కాంట్రాక్టర్ తెలిపి ఇవ్వబోయాడు. ఇక్కడ వద్దని తెలిపి బయట క్యాంటీన్‌లో కూర్చొని కాఫీ తాగుతూ సొమ్మును తీసుకొని లోపలి జేబులో కుక్కుకున్నాడు. అంత వరకు ఎదురుగా కూర్చొని మాట్లాడుతున్న కాంట్రాక్టర్ జేబులో నుంచి చేతి రుమాలును తీసి నెత్తిపై పెట్టుకున్నాడు. ఆ కాంట్రాక్టర్ ఎందుకు అలాగా విచిత్ర చేష్టలు చేస్తున్నాడో తెలియని పాండురంగా రావు ప్రశ్న వేయబోయేంతలో బిలబిలమంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులు లోపలికి వచ్చి రెడ్‌హ్యాండెడ్‌గా పాండురంగా రావును పట్టుకొని లంచం సొమ్మును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడిచి పెట్టారు. పాండురంగా రావుపై కేసు బుక్ అయ్యెను. ఈ విషయం ఆఫీసులో పెద్ద చర్చనీయాంశం అయ్యింది. తోటి ఉద్యోగులందరూ ముక్కున వేలేసుకొనిరి. పాండురంగారావు ఏమిటి? లంచం తీసుకోవడమేమిటి? సాయంత్రం ఇంటికి వెళ్లిన పాండురంగారావు జరిగిన విషయమంతయూ లంచం ధనం కోసం ఆశతో ఎదురు చూస్తున్న భార్యకు చెప్పడంతో

ఆవిడ అలాగే కుప్పకూలి కింద పడిపోయెను.

ఈ పడక గది వాస్తు శాస్త్రమునకు పై తెలుపుకున్న విషయానికి ఏ మాత్రం పొంతన లేదు. అయితే ఒక లింకు మాత్రం కలదు. అదియే నిజాయితీ గురించి, మారుతున్న కాల పరిస్థితుల గురించి, అధిక ఖర్చుల గురించి, పెరగని ఆధాయం గురించి, వాస్తు గురించి. మీకు ఒక ఆలోచన రావచ్చు. ఈ కథకు వాస్తుకు ఏమిటీ సంబంధమని. ఖచ్చితంగా వాస్తుకు, ఈ కథకు సంబంధం కలదు.

జరిగిన పరిణామములన్నింటినీ తలచుకొని గుండెలు అవిశేలా ఏడ్చి ఏడ్చి ఇక తన వల్ల కాదని తమ పుట్టింటి నుంచి అన్న గారిని అర్జెంటుగా రమ్మని తెలుపుతూ టెలిగ్రామ్ ఇచ్చెను.

చెల్లెలి టెలిగ్రామ్ చూసిన అన్నగారు పరుగు పరుగున చెల్లెలి గృహమునకు వచ్చి విషయమంతయూ తెలుసుకొని ఎంతయో బాధపడి అనేక తర్జన బర్జనలు, సంప్రదింపులు అన్నీ ముగిసిన తర్వాత తన సలహాగా తన చెల్లెలికి ఒక్క మాట తెలిపెను. అది ఏమిటంటే ఒక్కసారి ఈ ఇంటిని వాస్తు శాస్త్రవేత్తకు చూపుదామని. వాస్తు అంటే ఏమిటో కూడా తెలియని ఇల్లాలు తన అన్న తనకు ఎప్పుడూ మంచే చేస్తాడని తలచి నీ ఇష్టము అని తెలపడంతో ఆ అన్న గారు వెనుకా ముందు చూసుకోక ఓ అనుభవజ్ఞుడైన గొప్ప సిద్ధాంతిని సంప్రదించి అత్యవసరంగా బయలుదేరి హైదరాబాద్ నగరానికి చేరుకొమ్మని తెలిపి ఆ వాస్తు శాస్త్రవేత్తను పిలిపించి గృహాన్ని పరిశీలన కావించి తగిన సవరణలను పొంది ఆలస్యం చేయక అవన్నియూ పాటించి అన్న తన ఊరికి ప్రయాణమై వెళ్లి పోయెను. నెలలు గడుచు కొద్దీ ఊహించరాని మార్పులు ఆ గృహములో ఏర్పడెను. ఒక ప్రైవేటు కంపెనీలో కుమారునికి ఉద్యోగం లభించి జీవన బత్యములు దొరికెను. సంబంధాలు వస్తాయో రావో అని మదన పడుతున్న తల్లిదండ్రులకు ఆశ్చర్యకరమైన రీతిలో ఒక ఉన్నత ఉద్యోగి ఏదో దేవాలయంలో పెద్ద కూతురిని చూసి నప్పి పెళ్లి చేసుకోవడానికి తన సమ్మతిని తెలిపి పెద్ద కుమార్తెను వివాహమాడెను. రెండవ కుమార్తెకు సాఫ్ట్‌వేర్ ఇంజనీరు సంబంధము అనుకోకుండా కుదిరింది. పెద్ద అల్లుడు ఇచ్చిన ఆలోచనతో కుటుంబ పరిశ్రమగా కారంపొడి, దనియా పొడి, రసంపొడి, సాంబారు పొడిలను ప్యాకెట్లలో నింపి అంగళ్లకు తరలించి వ్యాపారం చేయసాగారు. ఏ మాత్రం ఊహించని విధంగా ఒక్క సంవత్సరంలోనే 10 మంది పని వాళ్ళను పెట్టుకోవాల్సిన పరిస్థితి వ్యాపారంలో ఏర్పడింది. ముందుతో పోలిస్తే తల్లి ఆరోగ్యం కాస్త మెరుగైనది. ఈ శుభ సంఘటనలు అన్నియూ కేవలం 2 సంవత్సరాల లోనే జరిగెను. ఒకానొక రోజు రాత్రి భోజనాలు అయిన పిదప ప్రహరీ యందలి చెట్టు క్రింద గల చెప్టాపై కూర్చొని భార్య అందిస్తున్న తాంబూలమును ఇంపాదిగా పళ్ల కింద ఇరుకించుకొని తాఫీగా నములసాగాడు. ఇప్పుడు ఏ తొందరా లేదు. అన్ని విషయాలు అనుకూలంగా సాగుతున్నాయి. చల్లటి గాలులు తగులుతుండగా ఆనందానికి పరవసుడై మైమరచి కళ్లు అర్థ నిమీలిత నేత్రమై ఉండగా భార్య పలకరించడంతో నెమ్మదిగా కళ్లు తెరచి భార్య ప్రక్కకు చూశాడు. "రెండు సంవత్సరాల క్రితం మన పరిస్థితికి నేటి మన పరిస్థితికి ఎంత తేడా వచ్చినదో గమనించండి. ఇదంతా దేని మహాత్యమో ఊహించారా? తన భార్య అడిగిన ప్రశ్నకు ఆలోచన లేకనే దేని మహాత్యమో ఏమిటి ఇదంతయూ వాస్తు మహిమ మాత్రమే. అతలాకుతలమైన మన జీవన పరిస్థితులన్నియూ వాస్తు చక్కదిద్దినది. ఏది ఏమైననూ మీ అన్న గారు మనకు ఎంతయో సహాయం చేసి ఆదుకున్నారు. ఒకసారి మీ అన్న గారిని భోజనానికి పిలువు అని తెలిపెను. చివరికి వాస్తు శాస్త్రవేత్తపై చర్చ వచ్చి ఈ సంతోషములో ఆయనకు కూడా భాగము ఉన్నది. కావున ఆయన కూడా తప్పనిసరిగా మన గృహమునకు రావలసినదే అని ఇరువురూ మాట్లాడుకొని వాస్తు శాస్త్రవేత్తను పిలిపించి ఉచిత రీతిన సత్కరించి ఆనంద పరవశుణ్ణి చేసిరి.

పై చెప్పుకున్న విషయం యథార్థంగా జరిగిన ఒక కుటుంబం గాథ. పాండురంగారావు గారు కొద్ది రోజులు బాధ పడిననూ నేడు సంతోషమంటే ఏమిటో బాగా చూస్తున్నాడు. ఆయన నమ్మిన నిజాయితీ కొద్ది

రోజులు బాధ పెట్టిననూ వాస్తు శాస్త్ర రూపంలో ఆయనను ఆదుకొని సంఘంలో గొప్ప వాడిని చేసెను.

నిజాయితీని నమ్ముకున్నందువల్ల సంఘంలో ప్రతి ఒక్కరూ పాండురంగారావు మాటను జవదాటెడి వారు కాదు. కొండంతటి ఆయన నిజాయితీ ముందు చిన్న బొరియ లాంటి అవినీతి నిరోధక శాఖ పెట్టిన కేసు వల్ల కలిగిన అవమానం కొట్టుకు పోయెను. ఆయన గుర్తింపు ఎక్కడికీ వెళ్లలేదు.

ధర్మము, నిజాయితీ, భగవత్ ధ్యానం, వాస్తు ఇవి ఏవి కూడా మనిషిని నష్ట పర్చవు. మనిషి అభివృద్ధికి ఇవి చక్కటి అనుకూలతలను కలుగజేయ గలవు. వీటిని మన ఆయుధాలుగా మలుచుకోవలెను. అప్పుడు విజయం మన స్వంతమగును. కోట్లకు ఆర్జించిన పెద్ద కంపెనీ యజమానులు, కొందరు రాజకీయ నాయకులు (దేశ సేవ చేయువారు), ఉన్నత వ్యక్తిత్వం కలవారు, పై చెప్పుకున్న లక్షణాలను అలవర్చుకొని భవిష్యత్తును బంగారు బాట చేసుకుంటున్నారు).

ఎన్నో పరిశోధనలు చేసిన తర్వాత నేటి నవీన వాస్తు శాస్త్ర గొప్పదనం బాగా తెలుసుకునే అవకాశం ఏర్పడింది. **"విధి"** యొక్క శక్తి గురించి మనము వీధిపోట్లు – ఫలితాలు పుస్తకంలో తెలుసుకోవడం జరిగినది కదా. ఆ **"విధి"**ని ఎదుర్కొనే శక్తి వాస్తుకు కలదు. అయితే వాస్తు సెట్టింగు చేసుకునే దాంట్లో వుంది. మన గృహములో వాస్తు మార్పులను సరిగా చేసుకోకుండా వాస్తు శాస్త్రమును నిందించడము తగదు. ఒక చిన్న ఉదాహరణ. ఫలానా హోటల్లో దోసె అద్భుతంగా వుంటుందని అక్కడకు జనం క్యూ కట్టి మరీ దోసెలను తింటుంటారు. ఏ హోటల్లో అయినా దోసె ఒకటే. అయితే రుచి మార్పు ఉంటుంది. మనకు రుచి కావాలి. రుచి ఎక్కడ భాగుంటే అక్కడకు వెళ్తాము. అలాగే ఎంతో మంది వాస్తు చూడవచ్చు. మనకు ఫలితాలు కావాలి. ఆ ఫలితాలు ఇచ్చే వారి దగ్గరకు మనము వెళ్లాలి. తప్పకుండా వారు ఎక్కువ సొమ్మునే రుసుముగా తీసుకోగలరు. ఇక్కడనే విషయమంతయూ దాగి ఉన్నది. మనకు మంచి ఫలితాలు కావాలంటే రుసుము గురించి చూసుకోరాదు. అప్పుడే మన జీవితము అభివృద్ధి దిశగా సాగును. విజ్ఞులు ఆలోచన చేసి ఆచరిస్తారు. మూర్ఖులు ఆలోచన చేయకనే అను(వ)మానిస్తారు. అంతే తేడా. ఇక్కడ ఇంకొక తేడా ఏమిటంటే. ఇక్కడి విజ్ఞులు భవిష్యత్తులో మంచి అభివృద్ధిని అందుకుంటారు. ఇక్కడి మూర్ఖులు చివరికి పిత్రార్జితమే కాక తాము సంపాదించిన సొమ్ము కూడానూ నాశనం చేసుకుంటారు. మీరెప్పటికీ విజ్ఞులుగానే ఉండాలని నా కోరిక. వీలైతే మూర్ఖులను కూడా బాగు పరచాలి. అందరూ బాగుండాలనేది మన తలంపు కదా.

వాస్తు శాస్త్రము సముద్రమంత పెద్దది, లోతైనది. ఏవో నాలుగు దిక్కులు, మూలలు తెలిసినంత మాత్రమే వాస్తు అంతయూ బాగా తెలుసునని అనుకోవడము తప్పు. ఇది సరైన విధానము కూడా కాదు. సముద్రము ఎంత లోతుగా వుంటుందో అంచనాకు రావడము కూడా కష్టముగా వుంటుంది. అలాగే వాస్తు శాస్త్రం కూడా అంతే లోతు కలిగినది. ఒక్క పడక గది గురించే 500 పేజీల పుస్తకమును తయారు చేయవచ్చు. అయితే అన్ని పేజీలు గల పుస్తకమును కేవలం ఒక్క గదిపై మాత్రమే వ్రాసి ఉంటే ఎక్కువ వెల పెడితే కొనడానికి ప్రజలు ఇష్టపడకపోవచ్చు. తక్కువ ధర వల్ల పబ్లిషర్లు నష్టపోవచ్చు. అందుకే తక్కువ పేజీలూ, ఎక్కువ వివరణలూ కలిగిన పుస్తకము విడుదల చేయ సంకల్పించి మీ ముందు వుంచడమైనది. ఈ పుస్తకములో సాధ్యమైనంత వరకు ఎన్నో విషయాలను తెలియజేయడం జరిగింది. ఈ పుస్తకం ప్రివ్యూ చూసిన ఎందరో ముఖ్యులు అద్భుతమని పొగిడారు. మీకు ఎలా నచ్చుతుందో నాకు తెలియజేయగలరా!

ఇక పూర్తిగా వాస్తు శాస్త్ర రీత్యా పడక గది గురించి తెలుసుకుందాము.

**వాస్తు శాస్త్ర రీత్యా పడక గది నిర్మాణము :-**

మనము ఇంతకుముందు చర్చించుకున్నట్లుగా ఒక వ్యక్తి ఒక దినములో ఎక్కువ సమయము ఎక్కడ గడుపుతాడు, ఈ విషయాన్ని ఇంకా లోతుగా పరిశీలన కావిస్తే ఆ చార్ట్ ఈ రకంగా ఉంటుంది. ముందుగా

ఒక ఉద్యోగస్తుని గురించి, అతను ఎంత సమయము ఎక్కడెక్కడ ఉంటాడో తెలుసుకుందాము.

ఉద్యోగస్థుడు

| సంఖ్య | సమయం | ఏ పని మీద | ఎంత సమయం |
|---|---|---|---|
| 1. | 6 A.M. to 6:30 A.M. | బాత్ రూం | 1/2 గంట |
| 2. | 6.30 A.M. to 7 A.M. | వాకింగ్ | 1/2 గంట |
| 3. | 7 A.M. to 8 A.M. | పేపరు + కాఫీ | 1 గంట |
| 4. | 8 A.M. to 8:15 A.M. | స్నానం | 15 నిమిషాలు |
| 5. | 8.15 A.M. to 8:30 A.M. | పూజ | 15 నిమిషాలు |
| 6. | 8.30 A.M. to 9 A.M. | టిఫిన్ | 1/2 గంట |
| 7. | 9 A.M. to 9.15 A.M. | కాఫీ | 15 నిమిషాలు |
| 8. | 9.15 A.M. to 10 A.M. | ఆఫీస్ ప్రయాణం | 45 నిమిషాలు |
| 9. | 10 A.M. to 1 P.M. | ఆఫీస్ | 3 గంటలు |
| 10. | 1 P.M. to 2 P.M. | భోజనం | ఒక గంట |
| 11. | 2 P.M. to 5 P.M. | ఆఫీస్ | 3 గంటలు |
| 12. | 5 P.M. to 6 P.M. | ప్రయాణం | ఒక గంట |
| 13. | 6 P.M. to 8 P.M. | వ్యాహ్యాళి | 2 గంటలు |
| 14. | 8 P.M. to 9 P.M. | టి.వి. చూడటం | ఒక గంట |
| 15. | 9 P.M. to 9.30 P.M. | భోజనం | 1/2 గంట |
| 16. | 9.30 P.M. to 10 P.M. | వ్యాహ్యాళి | 1/2 గంట |
| 17. | 10 P.M. to 6 A.M. | నిద్ర | 8 గంటలు |

ఒక ఉద్యోగస్థుని గురించి అందాజుగా అనగా సరాసరిగా ఎంత సమయము ఏ ఏ పనికి వాడుకుంటాడో చూశాము. ఖచ్చితంగా ఇంత సమయమే అదే పనికే వాడుకోవడం జరుగకపోవచ్చు. మనము సరాసరిగా లెక్క వేశాము. కొందరు ఉదయం 5 గంటలకే నిద్ర లేచి 6 గంటలకు అంతా స్నాన పానాదులు ముగించుకొని పూజ కార్యక్రమము కూడా కావిస్తారు. ఉదయం 6.30 గంటలకే పూజ కూడా అయిపోయి ఉండవచ్చు. కొందరికి ఉదయం 6 గంటలకే పూజ కూడా అయిపోయి ఉండవచ్చు. మనము కేవలము అందరినీ దృష్టిలో ఉంచుకొని సరాసరిగా లెక్క కట్టాము. కొందరికి ఆఫీసుకు 10 నిమిషాల్లో వెళ్ల అవకాశం ఉంటుంది. కొందరికి ఒకటిన్నర గంట సమయం పడుతుంది. అందరినీ దృష్టిలో ఉంచుకొని 45 నిమిషాలుగా చెప్పుకున్నాము.

ఒక్కసారి "ఎంత సమయం"ను చార్ట్‌లో గమనించండి. ఎక్కువ సమయం ఎక్కడ కేటాయిస్తున్నారో చూడండి. చూశారా! ఇప్పుడు చెప్పండి ఎక్కువ సమయం దేనికి కేటాయిస్తున్నారు. నిద్రకేగా. దాదాపుగా నిద్రకు మానవుడు 8 గంటల సమయాన్ని వెచ్చిస్తున్నాడు. అనగా ఒక వ్యక్తి 8 గంటల సమయం ఒక గదిలో ఉంటున్నాడు. ఆ గది పడక గది అని తెలుసు కుంటున్నాము. ఒక దినములో మూడవ వంతు సమయాన్ని (24/3=8 గంటలు) ఒక గదిలో గడుపుతున్నాము. మరి అంత సమయాన్ని గడుపుతున్న ఆ గదికి వాస్తును చూసుకోకుండా పోవడం ఎంత వరకు సబబు. తప్పనిసరిగా మన పడక గదిని వాస్తు శాస్త్ర రీత్యా నిర్మాణం చేయాలి. మీ సహకారముంటే మీ కుటుంబమంతా అభివృద్ధిలోకి వస్తుంది. మీరు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే మీ కుటుంబాన్ని మీరే ఇబ్బందుల్లోకి తోసిన వారవుతారు. మీరు జ్ఞానవంతులు. సమాజానికి పనికి వచ్చే వారు. మీ జీవితంలో మీరు ఏదో ఒకటి సాధించనిది వదలరు. మీలాంటి కార్యశూరులకు అద్భుతమైన ఫలితాలను

ఇచ్చు పడక గది ఒకటి మీకు తోడు వుంటే మీరు దేన్నైనా సాధించగలరు. మీలాంటి వారి కోసమే ప్రత్యేకంగా ఈ పుస్తకాన్ని రచించడము జరిగినది.

ఇంత వరకు మీరు ఒక ఉద్యోగస్థుని సమయ కేటాయింపును చూశారు. ఇప్పుడు మనము ఒక వ్యాపారస్థుని సమయ కేటాయింపును సరాసరిగా గమనిద్దాము.

వ్యాపారస్థుడు

| సంఖ్య | సమయం | ఏ పని మీద | ఎంత సమయం |
|---|---|---|---|
| 1. | 6 A.M. to 6:30 A.M. | బాత్ రూం | 1/2 గంట |
| 2. | 6.30 A.M. to 7 A.M. | వాకింగ్ | 1/2 గంట |
| 3. | 7 A.M. to 7.45 A.M. | పేపరు + కాఫీ | 45 నిమిషాలు |
| 4. | 7.45 A.M. to 8 A.M. | స్నానం | 15 నిమిషాలు |
| 5. | 8 A.M. to 8:15 A.M. | పూజ | 15 నిమిషాలు |
| 6. | 8.15 A.M. to 8.45 A.M. | టిఫిన్ | 1/2 గంట |
| 7. | 8.45 A.M. to 9 A.M. | కాఫీ | 15 నిమిషాలు |
| 8. | 9 A.M. to 9.30 A.M. | షాపు ప్రయాణం | 30 నిమిషాలు |
| 9. | 9.30 A.M. to 2 P.M. | షాపు | 4 1/2 గంటలు |
| 10. | 2 P.M. to 4 P.M. | భోజనం + విశ్రాంతి | 2 గంటలు |
| 11. | 4 P.M. to 9 P.M. | షాపు | 5 గంటలు |
| 12. | 9 P.M. to 9.30 P.M. | ఇంటి ప్రయాణం | 30 నిమిషాలు |
| 13. | 9.30 P.M. to 10 P.M. | భోజనం | 30 నిమిషాలు |
| 14. | 10 P.M. to 11 P.M. | అకౌంట్స్, ఇతరత్రా | ఒక గంట |
| 15. | 11 P.M. to 6 A.M. | నిద్ర | 7 గంటలు |

ఒక వ్యాపారస్థుడు సరాసరిగా ఒక దినములో కేటాయించు సమయాన్ని చూస్తున్నాము. ఇంతకుముందు అనుకున్నట్లుగానే ఇక్కడ కూడా సమయాన్ని ఖచ్చితంగా ఇంతే, ఇదే విషయానికి కేటాయిస్తారు అనుకోవడం జరుగకపోవచ్చు. కొందరు ఎక్కువ, కొందరు తక్కువగా సమయాన్ని కొన్ని పనులకు కేటాయిస్తుండవచ్చు.

ఒక ఫ్యాక్టరీ యజమాని మనము ఇంతకు ముందు చెప్పుకున్నట్లుగా సమయాన్ని కేటాయింపు చేయక ఇంకాస్త ఎక్కువ సమయం లేదా ఇంకాస్త తక్కువ సమయం ఆయా పనులకు కేటాయించవచ్చు. ఇలాగా ఒక డాక్టర్, లాయర్, ఇంజనీర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరు, ఒక్కొక్క పనికి ఎక్కువనో, తక్కువనో సమయాన్ని కేటాయిస్తుండవచ్చును. ఎవరు ఎంత సమయాన్ని దేనికి కేటాయించిననూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా, చాలా మటుకు నిద్రకు ఎక్కువ సమయాన్ని కేటాయించక తప్పదు. అదియునూ ఒకటే ప్రాంతంలో ఎక్కువ సమయము మానవుడు నిద్ర కోసం కేటాయించాల్సిన పరిస్థితి తప్పనిసరి.

నిద్రకు కేటాయించిన స్థలము పడక గది కావున ఆ పడక గదిని వాస్తు శాస్త్ర రీత్యా నిర్మాణం కావించినచో మంచి ఫలితాలు లభించడము తథ్యం. ఎందుకైనా మంచిది ఇంకొక్కసారి నేను చెప్పిన విషయాన్ని గమనించ ప్రార్థన.


ఔరా! అనిపించేంతటి నిజం బయట పడినట్లుగా పడక గది గురించి ప్రస్తుతము మనము

తెలుసుకున్నాము కదా! మీ ఊహ నిజమే. తప్పనిసరిగా పడక గదిని వాస్తు శాస్త్ర రీత్యా నిర్మించుకోవాలి. అప్పుడు మంచి ఫలితాలు మనకు లభించడము జరుగును.

పడక గదిలో మనము ఎక్కడ శయనించాలి. ఎక్కడెక్కడ వస్తువులను ఏర్పాటు చేసుకోవాలి. పడక గది నుంచి బయటకు దారిని ఎలా ఏర్పాటు చేసుకోవాలి. పడక గదిలో అద్దములను ఎక్కడ బిగించుకోవాలి. బట్టలను ఎక్కడ తగిలించాలి. ఇత్యాది విషయాలన్నియూ ప్రస్తుతము మనం చర్చిద్దాము.


వాస్తులో ఏ విషయాన్ని సాధారణ విషయంగా తీసుకోరాదు. శ్రద్ధ కలిగి ఉంటే ఫలితములు ఎక్కువుగా రాబట్టుకోవడానికి అవకాశముంటుంది. అశ్రద్ధ చేసినచో ముఖ్యమైన విషయాలను మరిచి మంచి ఫలితాలను తీసుకునే అవకాశం తక్కువుగా ఉంటుంది.

ముందుగా మనము ఒక స్థలమును తీసుకుందాము. ఆ స్థలములో గృహమును ఎక్కడ నిర్మించుకోవాలనేది చూద్దాము. ఆ గృహములో పడక గదిని ఎక్కడ వేసుకోవాలో నిర్ణయిద్దాము. ముందుగా ఒక స్థలములో గృహమును ఏ భాగములో నిర్మించుకోవాలో చూద్దాము. ఇది చాలా సాధారణ విషయంగా కనిపించవచ్చు. మరియు పదే పదే పలు పుస్తకాలలో వచ్చి ఉండవచ్చు. మీకు ఈ విషయం బాగా స్పష్టతగా తెలిసి వుండవచ్చు. అయితే ఇక్కడ ప్రత్యేకించి మనం స్థలములో గృహ నిర్మాణాన్ని తెలుసుకోవాలి. దీనికి సంబంధించిన విషయం తరువాత తరువాత మీకే బాగా అర్థమవుతుంది.




పై నమూనా పటములో గృహము ప్రహారీలో ఎక్కడ వచ్చినదో గమనించండి. ప్రహారీలో గృహమును నైరుతి భాగానికి కట్టుకున్నాము. కారణం స్థలములో నైరుతి బరువై తూర్పు, ఉత్తర, ఈశాన్యములు వెలితిగా తక్కువ బరువుగా ఉండవలెనని ఈ విధముగా ఉన్నచో అభివృద్ధి బాగా ఉంటుందని తెలుసుకొని ప్రహారీలో మన గృహమును నైరుతి భాగమున నిర్మిస్తున్నాము. ఇంకొక సారి ఈ పేరాను చదువగలరు. **ప్రహారీ స్థలములో గృహమును నైరుతి భాగమున నిర్మించుకుంటున్నాము.** ఇప్పుడు మనం గృహములో పడక గదిని ఎక్కడ నిర్మించుకోవాలి అను విషయం పరిశీలిద్దాము.


ప్రహారీలో గృహమును ఎలాగైతే నైరుతి భాగములో నిర్మించు కుంటున్నామో, అలాగే గృహములో పడక గదిని కూడా నైరుతి భాగములోనే వేసుకోవడం మంచిది. మరియు చక్కటి ఫలితములను కలిగించునది కావుననే నేడు అత్యధిక శాతం ప్రజలు తమ గృహములలో పడక గదిని నైరుతి భాగములో నిర్మించుకుంటున్నారు.




గృహములో పడక గదిని నైరుతి భాగములో నిర్మించుకోవడాన్ని పై నమూనా పటము ద్వారా గమనించవచ్చును. అనగా నవీన వాస్తు శాస్త్రాన్ని అవపాసన పట్టిన నేటి మానవుడు నైరుతి యొక్క విలువను గుర్తించాడు. అందుకే నైరుతికి చేరుకుంటున్నాడు.

అలాగే పడక గదిలో కూడా శయనించు విధానము ఒకటి ఉన్నది. ఈ విధానము వల్ల మొత్తం పడక గదికి, గృహమునకు, ప్రహారీకి యజమాని నైరుతి భాగములో శయనించుచున్నాడు.

పడక గదిలో శయ్య ఎక్కడ వేసుకోవాలో మనము తెలుసుకోవాలి. అలాగే బరువులను ఎక్కడ ఉంచుకోవాలో తెలుసుకుందాము.




పై నమూనా పటములో **"బెడ్"** ఎక్కడ వచ్చినదో గమనించండి. పడక గదిలో **"బెడ్"** నైరుతి భాగములో రావడమును చూడవచ్చు.

పై నమూనా పటము పద్ధతి పూర్తీగా సరి అయినది. ఈ విధానము పాటించడము వల్ల యజమాని మొత్తం ప్రహారీలో నైరుతికి వచ్చిన గృహము, ఆ గృహములో నైరుతికి వచ్చిన పడక గది, ఆ పడక గదిలో నైరుతికి వచ్చిన **"బెడ్"** (మంచము), మంచి ఫలితములు పొందును. మరియు భద్రత కలిగిన జీవనము లభించును. అయితే ద్వారములన్నియూ ఈశాన్య భాగమునకు రావడము ముఖ్యము.

ద్వారములను చాలా మంది ఈశాన్య భాగమునకు వేసుకొని ఇక ఏ దోషమూ లేదని తలుచుదురు. దిక్కులు నాలుగు మరియు మూలలు నాలుగు. మొత్తం 8. ఈశాన్యము ఒక్క మూల మాత్రమే. ఇక తక్కిన 7 మూలల గురించి పట్టించుకోకుండా పోవడం దురదృష్ట కరము. పై చూస్తున్న నమూనా పటము గృహముల యందు కొందరు యజమానులు దివాలా తీయడము చూడటమైనది. ఇందుకు కారణాలు అనేకం కలవు. వీటన్నింటిని ముందు ముందు తెలుసుకుందాము.

**దిక్కులు, మూలలు కలిపి 8 అను విషయం మనకు బాగా తెలుసు. వీటిలో ఈశాన్యమునకు అత్యంత ప్రాముఖ్యత కలదు. ఏది ఏమైననూ ఈశాన్యమును దిక్కులలో రాజుగా చెప్పుకోవచ్చు. ఒక రాజ్యమునకు ఒక రాజే కాకుండా మంత్రి, సేనాధిపతి, ధర్మాధికారి ఇతర అధికారులు సరిగా ఉన్నప్పుడు మాత్రమే రాజ్య పరిపాలన బాగా జరుగును. ప్రజలు సుఖింతురు. రాజు చెడితే రాజ్యం చెడుతుంది. ఈ మాట నిజమే. అయితే రాజు కాకుండా ఇతర ఉన్నతాధికారులు చెడితే కూడా రాజ్యం భ్రష్టు పట్టు అవకాశం వుంటుంది. అయితే కాస్త ఆలస్యం కావచ్చు.**

గృహములో ఒక్క ఈశాన్య భాగమును మాత్రమే లెక్కలోకి తీసుకొని మిగిలిన భాగములను నిర్లక్ష్యం చేయడము తగదు. అలా నిర్లక్ష్యం చేసినచో కాలం గడుచు కొద్దీ దుష్ఫలితములను అనుభవించవలసి వస్తుంది. ప్రతి ఒక విషయంలోనూ జాగ్రత్తలు తీసుకున్నచో మంచి ఫలితములు వచ్చు అవకాశము ఎక్కువ. అయితే ప్రత్యేకించి ఈశాన్య (రాజు) విషయంలో మాత్రం జాగరూకత తప్పదు.

మనము ఈ పుస్తకములో సూక్ష్మ జాగ్రత్తల గురించి కూడా తెలుసుకుందాము. తద్వారా భవిష్యత్తులో మనకు రాబోయే ప్రమాదాల నుంచి తప్పించుకున్న వారమవుతాము.

గృహములో యజమాని నైరుతికి జరగడానికి కారణం వుంది. నైరుతి భాగములో యజమాని ఉన్నచో ఈశాన్యం ద్వారమున్నచో యజమాని నైరుతి నుంచి ఈశాన్య నడక ద్వారా బయటకు వెళ్లును. తద్వారా అత్యుత్తమమైన ఫలితములను ఒసంగు ఈశాన్య నడక గృహస్థునికి లభిస్తుంది.

నైరుతి భద్రత, ఈశాన్య నడక వల్ల అత్యధిక శాతం విజయాన్ని గృహస్థుడు అందుకునే అవకాశం మెండు. ఈ విషయాన్ని మనము బాగా యోచన చేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకున్నచో మంచి జీవితము లభిస్తుంది. మనం చర్చించబోయే విషయాల గురించి ముందుగా తెలుసుకుందాము.

1. పడక గది
2. పడక ప్రాంతం
3. పడుకొను విధానము
4. బరువుల ప్రాంతములు
5. నడకలు
6. బాత్ రూమ్‌లు
7. వస్తువులు ఉంచుకొను ప్రాంతములు
8. అటకలు

9. ఎత్తు - పల్లములు
10. బీరువాల స్థానములు మరియు దిశలు
11. కిటికీలు
12. వెంటిలేటర్లు
13. గోడకు తగిలించు ఫ్యాన్లు
14. వస్త్రములు వుంచు బీరువాలు
15. ర్యాక్‌లు
16. టి.వి.లు ఉంచు స్థానం
17. కంప్యూటర్ ఉంచు స్థానము
18. సోఫా సెట్లు ఉంచు స్థానము
19. డ్రస్సింగ్ పోర్షన్
20. వాష్ బేసిన్‌లు
21. ఎలెక్ట్రికల్ పిట్టింగ్‌లు
22. ద్వారములు
23. స్విచ్ బోర్డులు
24. అద్దములు (మిర్రర్)
25. ఎ.సి. (స్ప్లిట్ సిస్టమ్)
26. కూలర్ల స్థానం
27. ఫోన్లు ఉంచు స్థానం
28. త్రాగునీరు ఉంచు స్థానం
29. పటములు ఉంచు స్థానము
30. గవాక్షం ఏర్పాట్లు
31. సెల్లార్ ధన పెట్టెలు
32. స్టోర్ రూమ్

పై విషయ సూచిక చదువుతుంటే నవ్వు వస్తోంది కదూ! ఒక్క పడక గదికి ఇన్ని విషయాలున్నాయా అనిపించక మానదు. ఇంత వరకు పడక గదిపై ఇన్ని పేజీల పుస్తకమా అనుకొని వుండవచ్చును. ఇప్పుడు ఈ విషయ సూచిక చూసిన తర్వాత ఈ పుస్తకము తక్కువ పేజీలతో విడుదల అయినదా అని అనిపిస్తోంది కదూ! త్రవ్వే కొద్దీ భూమి లోతు తెలియదు అన్నట్లుగా వాస్తు శాస్త్రములో కూడా త్రవ్వు కొద్దీ అర్థము కాని లోతు ఉండనే ఉంది. త్రవ్వే వాళ్లు అలసి పోవాల్సిందే కానీ, శాస్త్రము యొక్క లోతును తెలుసుకోవడం దాదాపుగా అసాధ్యమని చెప్పవచ్చు.

## పడక గది

ఇప్పుడు మనము నిదానంగా ఒక్కొక్క విషయం గురించి తెలుసుకుందాము. ఈ పడక గది పుస్తకం వ్రాయడానికి కర్నాటక యందలి తారదర్శిని పుస్తక ఛీఫ్ ఎడిటర్ అంకురార్పణ చేశారు అను విషయం మీకు ముందుగానే తెలుపుకున్నాను. ఈ పడక గది గురించి పుస్తకం వ్రాయడానికి ముందే అనేక గృహములలో పడక గదిని గమనించడమైనది. కొన్ని చోట్ల చిన్నపాటి అవమానాలు కూడా జరిగెను. ప్రత్యేకించి చాలా ఎక్కువ శాతం జనులు తమ పడక గదిని చక్కగా చూపించి పుస్తక రచనకు తోడ్పాటును అందించారు. వారందరికీ ఈ పుస్తక రీత్యా అభినందనలు తెలుపుకుంటున్నాను.

ముంబాయి మహానగరంలో గమనించిన పడక గది నేను చూసిన అన్నింటి పైకి పెద్దదిగా చెప్పుకోవచ్చును. నేను గమనించిన రాజుల కోటల యందలి గృహముల బెడ్ రూమ్‌లను ఇక్కడ ప్రస్తావించడం లేదు. నేటి ప్రజా పరిపాలనలో ఒక గృహస్థుడు వ్యాపారం చేసి నిర్మించిన గృహము యందలి బెడ్ రూమ్ గురించి ప్రస్తావించడం జరుగుతున్నది. 25 × 30 అడుగుల వ్యాసార్థములో ముంబాయి నగరము యందలి ఆ శ్రీమంతుడు తన పడక గదిని ఏర్పాటు చేసుకున్నాడు. పడక గదే ఇంత పెద్దగా ఉంటే ఇక గృహము ఎంత పెద్దగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

ఆయన శ్రీమంతుడు వెనుకా ముందు చూసుకోకుండా పడక గదిని అవాస్తు రీత్యా నిర్మించాడు. గృహములో కూడా విపరీతమైన వాస్తు మార్పులు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. పడక గది కోసం అతను పెట్టిన ఖర్చును చూసి నోరు వెళ్లబెట్టాల్సి వచ్చింది. ఉత్తర గోడకు ఆనించి మంచమును ఏర్పాటు చేసుకొనెను. పడక గది నుంచి తూర్పు ఆగ్నేయ దిశగా ద్వారమును ఏర్పాటు చేసుకొనెను. పడక గది నుండి బయట లాన్ (పార్కులాంటిది)లోనికి వెళ్లడం కోసం పశ్చిమ నైరుతిలో ద్వారమును ఏర్పాటు చేసుకొనెను. బాగా వెలుతురు రావడం కోసం దక్షిణ గోడ అంతయూ చాలా పెద్దటి అద్దములను బిగించెను. వాటికి కర్టన్లను ఏర్పాటు చేసి ఉండెను. ఈయనకు మద్యసేవనం అలవాటు ఉన్నది. పడక గదిలో ప్రత్యేకంగా ఒక రిఫ్రిజిరేటర్‌ను ఏర్పాటు చేసుకొనెను. ఇందులో కేవలం మద్యం సీసాలను మాత్రమే ఉంచెడి వాడు. ఈ రిఫ్రిజిరేటర్ (ఫ్రిడ్జ్)ను పడక గది యందలి ఈశాన్య భాగములో బాగా ఎత్తు కలిగిన అరుగును కట్టించి అందుపై ఉంచెను. అయితే ఈ అరుగు ఎంతో ఖర్చుతో కూడినటువంటి ఇటాలియన్ మార్బుల్‌ను వేసి నిర్మించెను. దీనికి పెట్టిన ఖర్చును చూసి ఆశ్చర్య పోవాల్సి వచ్చింది. ఇది మార్పు చేయడానికి మనస్కరించదు. ఎంతో కళా నైపుణ్యంతో కూడినటువంటి అరుగును ఏర్పాటు చేసుకొనెను. ధనము కలిగిన బీరువా (ఐరన్ సేఫ్)ను వాయవ్య భాగములో ఉంచెను. బాత్‌రూమ్‌ను పశ్చిమ భాగములో ఏర్పాటు చేసుకొనెను.

సంవత్సరం గడుచు లోపలే రకరకాలైన సమస్యలతో ఆ శ్రీమంతుడు సతమతమవ సాగాడు. వాస్తు శాస్త్రం యొక్క శక్తి తెలిసిననూ పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు. చివరికి జరుగుతున్న పరిణామములను గమనించి కోలుకొని ఒక అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త కోసం బాగా విచారించి తన గృహమునకు పిలుచుకువెళ్లి తగిన సూచనలను పొంది తక్షణమే వాటిని అమలు గావించి 6 నెలలు తిరుగు లోపలే అనుభవిస్తున్న బాధల నుంచి పూర్తిగా ఉపశమనం పొందాడు. వాస్తు శాస్త్రం యొక్క శక్తిని తక్కువ అంచనా వేసినందుకు తగిన మూల్యం చెల్లించడం జరిగినదని పూర్తిగా కోలుకున్న తర్వాత ఆ వాస్తు శాస్త్రవేత్తకు తెలిపాడు. ఇక భవిష్యత్తులో ఏ నిర్మాణములైననూ పూర్తిగా వాస్తు శాస్త్రమును అనుసరించి నిర్మాణం కావిస్తానని తెలిపాడు.

వాస్తు శాస్త్రం గురించి తక్కువగా అంచనా వేయరాదు. గృహము నిర్మించినప్పుడు వాస్తు శాస్త్రమును ఎంతగా పాటించినచో అంత మంచిది. కొందరు వెనుకా ముందు చూసుకోకుండా వాస్తు శాస్త్రం గురించి తెలిసిననూ గృహమును మిడిమిడి వాస్తు జ్ఞానంతో నిర్మిస్తారు. ఆనక విచారించి గృహమును మొత్తం పడగొట్టి వాస్తు శాస్త్ర రీత్యా నిర్మించుకుంటారు. మొదట గృహమును నిర్మించినప్పుడు వాస్తు శాస్త్రవేత్త యొక్క రుసుమును ఇవ్వడానికి ఇష్ట పడక, ఆ రుసుమును మిగిలించు కోవడం కోసం పరిపరి విధాలా యోచన కావించి చివరికి స్వంత జ్ఞానాన్ని ప్రయోగించి లేదా ఓ అనామకుణ్ణి వెదికి గృహాన్ని నిర్మిస్తారు. కేవలం వాస్తు శాస్త్రవేత్తకు ఇచ్చు రుసుమును ఇవ్వడానికి ఇష్టపడక గృహం నిర్మించి చెడు ఫలితాలు పొంది, గృహమును మొత్తం కూలగొట్టి తిరిగి వాస్తు శాస్త్ర రీత్యా గృహాన్ని నిర్మించిన వారిని ఎందరినో చూడడమైనది.

మీలాంటి విజ్ఞత కలిగిన వారి కోసం నేను ఇక్కడ మీకు ఒక చక్కటి సలహాను అందివ్వదలచుకున్నాను. మీరు గృహమును నిర్మించుటకు ఎంత సొమ్మును వెచ్చించదలచారో ముందుగా ఒక అంచనాకు రండి. ఈ అంచనా 50 వేల రూపాయలు ఎక్కువ లేదా తక్కువైననూ ఏ మాత్రం పట్టించుకోరు కదా! అలాగే వాస్తు శాస్త్రవేత్త రుసుమును కూడా ఈ గృహ నిర్మాణము యొక్క ఖర్చు కిందనే భావించినచో ఏ బాధ, నొప్పి వుండదు. లేనిచో వాస్తు శాస్త్రవేత్తకు ఇచ్చు రుసుము ప్రత్యేకంగా కనిపించి మీకు కాస్త చిన్నపాటి క్షోభ కలిగించవచ్చు. ఈ క్షోభను తప్పించుకోవడం కోసం మీరు రుసుమును ఇవ్వడానికి ఇష్టపడక పోవచ్చు. ఇకపై ఇలాంటి పొరపాట్లకు తావియ్యక మీ ప్రతి ఒక గృహ నిర్మాణమును మంచి అనుభవం కలిగిన గౌరవస్థుడైన ఒక వాస్తు శాస్త్రవేత్తను సంప్రదించి ఆయనచే మీ గృహ పరిశీలన కావించి మంచి ఫలితాలను పొందగలరు. ఈ సూచనను మరీ ఒకసారి చదివి యోచన చేసినచో మీలాంటి విజ్ఞులకు పూర్తిగా విషయం అవగతమై పొరపాట్లకు తావియ్యక భవిష్యత్తును బంగారుమయం చేసుకుందురు. సుఖీభవ.

పడక గదిని గృహములో నైరుతి భాగములో వేసుకోవడం శుభకరము. అత్యుత్తమమైన ఫలితములను పొందగలుగు ఉపాయము ఇంకొకటి కలదు. అదియే నైరుతి భాగములో స్టోర్ గదిని వేసుకొని స్టోర్ గది పక్కగా పడక గదిని నిర్మించుకోవడం అత్యంత శుభకరము. ఈ విధానము ప్రశస్థమైనది. మనము పడక గది యొక్క నమూనా పటమును గమనిద్దాము. ఎటువంటి స్థలములో ఎలాంటి పడక గదిని నిర్మించుకోవాలో ముందుగా తెలుసుకుందాము. ఇందుకు ముందుగా స్థలముల గురించి తెలుసుకోవలసి వుంటుంది.

**1. చతురస్రాకారపు స్థలములు**

**2. దీర్ఘ చతురస్రాకారపు స్థలములు**


ఎ) తూర్పు పడమరల దీర్ఘ చతురస్రాకారపు స్థలము

బి) ఉత్తర దక్షిణముల దీర్ఘ చతురస్రాకారపు స్థలము

**3. మూలలు పెరిగిన స్థలములు**

ఈ పై స్థలములు కాక గుండ్రటి స్థలములు కొన్ని వుండవచ్చును. అయితే మహా అరుదుగా ఇటువంటి స్థలములు సంఘంలో ఉండును. లక్షకు ఒక స్థలం తక్కా మిగిలిన వాటిలో గుండ్రటి స్థలములు ఉండడం మహా అరుదు. ఇంకొన్ని స్థలములు కొన్ని మూలలు పెరిగి ఉంటాయి. అనుకూలమైన ప్రాంతములలో మూలలు పెరిగిన స్థలములు మంచి చేయును. అనానుకూలమైన ప్రాంతములలో మూలలు పెరిగిన స్థలములు గృహస్థుని క్షేమమును కోరవు.

**1. చతురస్రాకారపు స్థలములు :-**




పై నమూనా పటము యందలి స్థలము చతురస్రాకారపు స్థలము. సాధారణంగా ఇటువంటి స్థలములు ఎక్కువగా ఉంటాయి. వీటిని బ్యాలెన్స్‌డ్ సైట్ అనికూడా అంటారు. అయితే ఈ పదం ఎక్కువగా వాడుకలో లేదు. ఈ చతురస్రాకారపు స్థలములో గృహ నిర్మాణమును నైరుతి భాగములో నిర్మించుకోవచ్చు.


చతురస్రాకారపు స్థలమునకు తూర్పు, పడమర ఎంతటి కొలత ఉంటుందో, ఉత్తర దక్షిణములకు కూడా అంతే కొలత ఉంటుంది. ఈ స్థలములు 90 డిగ్రీలకు సరిగా ఉన్నచో మంచి ఫలితాలను రాబట్టుకోవచ్చు.

ఇటువంటి స్థలములు కీర్తి ప్రతిష్టలు, ధనమును కోరువారికి అనుకూలంగా ఉండును.

**2. దీర్ఘ చతురస్రాకారపు స్థలము :-**

దీర్ఘ చతురస్రాకారపు స్థలములలో రెండు రకములు కలవు. ఈ దీర్ఘ చతురస్రాకారపు స్థలములకు ఉత్తర దక్షిణ కొలతా, తూర్పు పడమర కొలత ఒకేలాగా ఉండవు. ఉత్తర దక్షిణ కొలత అయిననూ పెరిగి ఉండవచ్చు. లేదా తూర్పు పడమర కొలత అయిననూ పెరిగి ఉండవచ్చు.

ఎ) ముందుగా మనం తూర్పు పడమర కొలతలు పెరిగిన స్థలము నమూనా పటమును గమనిద్దాము.





ఈ పటములో తూర్పు పడమర కొలత పెరిగి ఉత్తర దక్షిణ కొలతలు తగ్గి ఉన్నవి. వీటిని తూర్పు పడమర పెరిగిన దీర్ఘ చతురస్రాకారపు స్థలము అని అందురు. ఇంగ్లీషులో మేల్ సైట్ అని అందురు. ఈ స్థలముల యందు గృహ నిర్మాణము నైరుతిలో నిర్మించడము లేదా పశ్చిమ భాగములో గృహము నిర్మించ వచ్చును. ప్రహారీలో దక్షిణం కన్నా ఉత్తరమునకు కొద్దిగా ఎక్కువ స్థలము వదులు కోవడం మంచిది. ఈ విధమైన నిర్మాణము వచ్చినప్పుడు పడక గది నిర్మాణము కూడా కాస్త తేడా ఉండును. ఉత్తర దక్షిణ కొలతలు

బాగా అనుకూలంగా ఉన్నచో చతురస్రాకారపు స్థలములలో నిర్మించినటువంటి పడక గది మాదిరే ఇటువంటి స్థలములలో కూడా పడక గదిని ఏర్పాటు చేసుకోవచ్చు. ఉత్తర దక్షిణ కొలతలు తక్కువుగా ఉన్నప్పుడు చతురస్రాకారపు స్థలము యందు నిర్మించినట్లుగా పడక గదిని నిర్మించడం ఇబ్బంది అని చెప్పవచ్చును.

ఇటువంటి స్థలములు రాజకీయ నాయకులకు, వ్యవహారములు ఎక్కువగా ఉన్న వారికి, ఉద్యోగస్థులకు, కీర్తి ప్రతిష్టలు కోరు వారికి అనుకూలముగా ఉండును.

ఇటువంటి గృహములలో పడక గదిలో బెడ్డును పడమర గోడను కొలబద్దగా తీసుకొని ఏర్పాటు చేసుకోవచ్చును. అయితే దక్షిణము కన్ననూ ఉత్తరమునకు కాస్త ఎక్కువ ఖాళీ స్థలము మంచమునకు వచ్చు లాగున చూసుకోవలెను.

బి) ఉత్తర దక్షిణ కొలతలు పెరిగిన స్థలమును ఇప్పుడు గమనిద్దాము.





పై నమూనా స్థలమును గమనించండి. ఈ స్థలమునకు ఉత్తర దక్షిణ కొలతలు పెరిగినవి. తూర్పు పడమర కొలతలు తగ్గినవి. ఇటువంటి స్థలములలో కూడా చతురస్రాకారపు స్థలములలో నిర్మించనటువంటి గృహమును నిర్మించడం కష్టమే. స్థలములో దక్షిణ భాగమున గృహమును నిర్మించుకొని ఉత్తర భాగమున ఎక్కువ ఖాళీ స్థలమును ఉంచుకున్నచో మంచి ఫలితములను పొందవచ్చును. ఇలా నిర్మించుకున్ననూ తగిన జాగ్రత్తలు తీసుకున్నచో ఇంకాస్త ఎక్కువ శుభ ఫలితాలు లభ్యమగును. ప్రహారీలో నిర్మించు గృహమునకు పడమర వదిలినటువంటి ఖాళీ స్థలము కన్నా తూర్పు భాగములో ఎక్కువ ఖాళీ స్థలమును వదులుకోవడం చాలా మంచిది. ఇటువంటి స్థలములను ఇంగ్లీషులో ఫిమేల్ సైట్ అని అందురు.

ఇటువంటి స్థలములు వ్యాపారస్థులకు, ధనము బాగా కావాలని కోరు వారికి అనుకూలముగా ఉండును.


విషయము తెలిసిన వారికి పదే పదే వస్తున్న విషయ పరిజ్ఞానం వల్ల బోరుగా ఉండవచ్చును. విషయం ఏమీ తెలియని వారికి ఈ పుస్తకం చదవడం వల్ల విషయ పరిజ్ఞానం బాగా అర్థమగును. పుస్తకం వ్రాయు వారు ఎప్పటికీ విషయ పరిజ్ఞానం తెలియని వారిని దృష్టిలో ఉంచుకొని పుస్తకం రాయవలసి వుంటుంది కదా!

గృహములో పడక గదిని నైరుతి భాగములో వేసుకోవడం మరువద్దు.





పై పటమును గమనించండి. పై పటము నందు పడక గది నిర్మాణము నైరుతిలో ఉండడం, పడక (మంచం)ను నైరుతిలో వేసుకోవడం చేయాలి.


## పడక ప్రాంతం






పై పటములో చూపిన విధముగా పడక గదిలో మంచం (బెడ్)ను నైరుతి భాగములో వేసుకోవాలి.


ఇప్పటికీ చాలా మంది పడక గదిలో మంచము (బెడ్)ను నైరుతి భాగములో వేసుకోక తూర్పు గోడకు ఆనించో లేదా ఉత్తర గోడకు ఆనించో వేసుకుంటుంటారు తప్పు. ఉదాహరణకు ఇలాగా.





తూర్పు
బెడ్
పడక గది
తప్పు
పడమర


తూర్పు
బెడ్
పడక గది
తప్పు



తూర్పు
పడక గది
తప్పు
బెడ్
పడమర


తూర్పు
బెడ్
పడక గది
తప్పు
పడమర





చెడు కాకపోయినా
ఇలా వద్దు

మంచి ఫలితాలను ఇచ్చే పడక (బెడ్) వేసుకునే విధానమును చూద్దాము.





పై పడక గదిలో మంచం వేసుకున్న విధానమును చూడండి. మంచమునకు పశ్చిమ దిక్కు ఖాళీ భాగము కన్ననూ తూర్పు దిక్కు భాగమున ఎక్కువ ఖాళీ స్థలము వచ్చినది. ఇటువంటి విధానము ఫిమేల్ సైట్లకు బాగా నప్పుతుంది.




పై పడక గదిలో మంచం వేసుకున్న విధానమును చూడండి. మంచమునకు దక్షిణ దిక్కు ఖాళీ భాగము కన్ననూ ఉత్తర దిక్కు భాగమున ఎక్కువ ఖాళీ స్థలము వచ్చినది. ఇటువంటి విధానము మేల్ సైట్లకు బాగా నప్పుతుంది.

అన్నింటికన్నా మంచి ఫలితాలను ఇచ్చే పడక వేసుకునే విధానమును మరొకసారి చూద్దాము.


తూర్పు




పడమర

పై విధంగా వేసుకున్న పడక వల్ల పడక చుట్టూ ఖాళీ స్థలం ఉండడాన్ని చూడవచ్చును. పశ్చిమము కన్నా తూర్పుకు ఎక్కువుగా ఖాళీ స్థలం ఉండడం, దక్షిణం కన్నా ఉత్తరమునకు ఎక్కువ ఖాళీ స్థలం ఉండడాన్ని చూడవచ్చును. ముఖ్యంగా పడకకు ఎక్కువుగా ఈశాన్య భాగము ఉండడాన్ని గమనించాలి. ఇప్పుడు ఎక్కువ ఎక్కడ ఖాళీ స్థలం బాగా వచ్చిందో చూద్దాము.

తూర్పు




పడమర

దయచేసి పై పటమును శ్రద్ధగా గమనించండి. మంచమునకు దక్షిణ, నైరుతి, పశ్చిమ భాగములలో ఎంత ఖాళీ స్థలము వచ్చినది మరియూ ఉత్తర, తూర్పు, ఈశాన్య భాగములలో ఎంత ఎక్కువ ఖాళీ స్థలము వచ్చినదో గమనించాలి. శ్రద్ధగా గమనించకపోయిననూ ఒక విషయం స్పష్టముగా అర్థమవుతున్నది. ఉత్తర, ఈశాన్య, తూర్పు భాగములలో పడక (బెడ్)కు ఎక్కువ ఖాళీ స్థలము రావడాన్ని గమనించవచ్చును.

మన గృహమును ప్రహారీలో వేసుకునే విధానములాగే పడక గదిలో పడకను కూడా అలాగే వేసుకోవాలి. ముందుగా అనుకున్నట్లుగా ఒక వ్యక్తి పడక గదిలో దాదాపుగా 7 గంటల నుంచి 8 గంటల సమయము వుండును. తద్వారా ఈ పెరిగిన ఉత్తర ఈశాన్య తూర్పు భాగ శుభ ఫలితాలను పడకపై పడుకున్న వారు స్పష్టముగా అందుకోగలరు.

వాస్తు అనగా ఇంత సూక్ష్మంగా ఆలోచన చేయవలెనా అనుకోకుండా పై నేను తెలిపిన విధానములో పడకను వేసుకొని పెరిగిన ఉత్తర, ఈశాన్య, తూర్పు భాగ శుభ ఫలితాలను అందుకోగలరు.

## పడుకొను విధానము

పడుకొను సమయంలో తల దక్షిణ దిక్కు వైపుగా ఉంచి కాళ్లను తూర్పు దిక్కుగా ఉంచుకోవలెను. ఈ విధానము వల్ల ఉదయం నిద్ర లేచినప్పుడు కుడి ప్రక్కగా లేవడం జరుగుతుంది. అప్పుడు శుభకరమైన ఉత్తర, ఈశాన్య, తూర్పు భాగముల దర్శనమవుతుంది. శుభకరము.

ఉత్తరము దిక్కుగా తలను ఉంచి పడుకోరాదు. ఈ విషయంలో మన పెద్దలు ఓ కాలంలోనే హెచ్చరించారు. నేడు వైద్యులు శాస్త్రరూపేణా నిరూపించారు. మన పెద్దలు మనకు ఏనాడు తప్పు బోధించరు. అయితే శాస్త్ర రూపకంగా తెలపడానికి ఇబ్బంది పడ్డారు. ఏదో ఒక నమ్మకము, మూడనమ్మకం క్రింద అన్ని విషయాలు మనకు బోధిస్తూ వచ్చారు. ఉత్తరమున అయస్కాంత క్షేత్రము ఉంటుంది కావున ఉత్తర దిక్కుగా తలపెట్టి పడుకోరాదని పెద్దలు శాసించారు. ఇది నిజము. కావున మీరు ఉత్తరమునకు తల వుంచి పడకోవద్దు. ఒకవేళ ఇలా పడుకున్నచో ఉదయం నిద్ర లేవగానే యమ ప్రాంతమైన దక్షిణము, నైరుతి, పశ్చిమములను దర్శనం చేసుకొనుచూ నిద్ర లేవవలసి వుంటుంది. ఇది శుభకరం కాదు.

కొన్ని శాస్త్రములలో తూర్పున తలవుంచి పడకోరాదని తెలపడం జరిగినది. అయితే అనేక గ్రంథములను పరిశీలించిన పిదప తూర్పు దిక్కున తల ఉంచి నిద్ర పోవడం తప్పుకాదని తెలిసినది. ఉదయం నిద్ర లేవగానే కుడి ప్రక్కగా లేస్తాము. అలా లేచినప్పుడు ఉత్తరమును చూస్తూ నిద్ర లేవడం జరుగుతుంది.

ఇక పశ్చిమ దిక్కుగా తలను ఉంచి నిద్రపోతే జరుగు పరిణామముల గురించి తెలుసుకుందాము. పరాయి ప్రదేశంలో పడమర దిక్కుగా తల ఉంచి నిద్ర పోవడం చేయవచ్చని పెద్దలు తెలపడం జరిగినది. ఈ విధంగా పడుకోవడం వల్ల ఉదయం నిద్ర లేవగానే తూర్పును చూస్తూ నిద్ర లేస్తాము.

ఎలా పడుకున్ననూ నిద్ర లేచినప్పుడు మాత్రం తప్పనిసరిగా కుడి ప్రక్కగా తిరిగి లేయాలి. ఎడమ చేతి ప్రక్కగా నిద్ర లేవడం ఏ మాత్రం మంచిది కాదు. పూర్వ కాలం నుంచి మన పెద్దలు ఈ విషయంను స్పష్టముగా శాసించారు. నేటికీ మన కుటుంబాలలో చిన్న పిల్లలు కుడి ప్రక్కగా కాకుండా ఎడమ ప్రక్కగా నిద్ర లేచినప్పుడు పెద్దలు పిల్లలను అరిచి తిరిగి పరుండబెట్టి కుడి ప్రక్కగా నిద్ర లేపుతారు. ఇలా మాటి మాటికి చేసినచో పిల్లలు ఇదే అలవాటుగా చేసుకొని కుడి ప్రక్కగా నిద్ర లేస్తారు.

ఎడమచేతి ప్రక్కగా నిద్ర లేస్తే ఏమవుతుంది? గుండె మానవుని హృదయంలో ఎడమ ప్రక్క భాగంలో ఉంటుందనే విషయం మీకు స్పష్టంగా తెలుసు కదా! ఉదయం నిద్ర లేచినప్పుడు ఎడమ ప్రక్కగా నిద్ర నుంచి లేచినచో గుండెకు అధిక బరువు అయి ఆరోగ్యము దెబ్బతినే అవకాశము ఎక్కువగా వుంటుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ కుడి చేతి ప్రక్కగా నిద్ర లేయడం అలవాటు చేసుకోవాలి. ఒకవేళ ఎవరికైనా గుండెకాయ కుడి ప్రక్క భాగములో ఉంటే వారు నిరభ్యంతరంగా ఎడమ చేతి ప్రక్కగా నిద్ర లేవవచ్చును.

## బరువుల ప్రాంతము

పడక గదిలో బరువులు కలిగిన వస్తువులు ఏవైనా ఉన్నట్లు అయితే తప్పనిసరిగా వాటిని దక్షిణ, నైరుతి, పశ్చిమ భాగముల యందు ఉంచండి. ఒకవేళ దక్షిణ, నైరుతి, పశ్చిమ భాగముల యందు ఉంచడానికి స్థలము లేనిచో పశ్చిమ వాయవ్యము యందు ఉత్తర గోడకు తగులకుండగా లేదా దక్షిణ ఆగ్నేయములో తూర్పు గోడకు తగులకుండగా వేసుకోవాలి.

సాధ్యమైనంత వరకు లేదా తప్పనిసరిగా పడక గదిలో బరువులను దక్షిణ నైరుతి, పశ్చిమ స్థానముల యందు ఉంచుకోవడం శ్రేష్ఠము.


ఎటువంటి పరిస్థితులలోనైననూ బరువులను పడక గదిలో ఈశాన్యము నందు ఉంచవద్దు. తూర్పు మరియు ఉత్తర భాగముల యందు కూడా బరువులను ఉంచడం చేయరాదు.

## నడకలు


పడక గదిలో మంచము (బెడ్)ను నైరుతి భాగములో వేసుకున్నప్పుడు పడకగదిలో నడకలు బేషుగ్గా వచ్చును. అలా కాకుండా పడకను ఉత్తరం గోడకు ఆనిచ్చో, తూర్పు గోడకు ఆనిచ్చో, వాయవ్యములో, ఆగ్నేయములోనో వేసుకున్నప్పుడు నడకలు చెడు నడకలుగా మారును.

పడక గదికి ద్వారము తూర్పు ఈశాన్యము లేదా ఉత్తర ఈశాన్యముల యందు ఉన్నప్పుడు మంచి నడకలు వచ్చును. అలా కాకుండా పడక గదికి తూర్పు ఆగ్నేయము, పశ్చిమ నైరుతి, దక్షిణ నైరుతి, ఉత్తర వాయవ్యముల యందు ద్వారములు వచ్చినప్పుడు చెడు నడకలు వచ్చును.


ముఖ్య గమనిక ఏమంటే పడక గదికి ఉచ్చమైన ఈశాన్యములో అనగా ఉత్తర లేదా తూర్పు ఈశాన్య భాగములో ద్వారములు వచ్చు లాగున ముందే జాగ్రత్తలు తీసుకుంటే ఉచ్చమైన నడకలు వచ్చును. ఈ విషయం అనుకోగానే అనేక మందికి కొన్ని ప్రశ్నలు ఉదయించవచ్చును. మీ ప్రశ్నలు మరియు వాటికి తగిన సమాధానములను ఇప్పుడే ఇస్తున్నాను. గమనించండి.




ఇలా పై విధంగా పడక గదికి తూర్పు ఈశాన్యమున లేదా ఉత్తర ఈశాన్యమున, పశ్చిమ వాయవ్యమున, దక్షిణ ఆగ్నేయమున ద్వారములు వచ్చినప్పుడు శుభకరమైన నడకలు వచ్చును. అలా కాకుండా పడక గదికి తూర్పు ఆగ్నేయమున, దక్షిణ నైరుతిలో, పశ్చిమ నైరుతిన, ఉత్తర వాయవ్యమున ద్వారములు వచ్చినప్పుడు చెడు నడకలు వస్తాయని ఇంతకుముందు చెప్పుకున్నాము. ఇలా వచ్చిననూ అవి చెడు నడకలు కాకుండా శుభ ఫలితములనే ఇచ్చును. అదేలాగంటే ఇప్పుడు చూద్దాము.





పై పటము యందలి 1వ నెంబర్ గదికి తూర్పు ఆగ్నేయమున ద్వారము వచ్చినది. 2వ నెంబర్ పడక గదికి తూర్పు ఈశాన్యమున ద్వారము వచ్చినది.ప్రస్తుతం చాలా గృహాలలో పడకగదులను ఈ రీతి గానే నిర్మిస్తున్నారు వాస్తు శాస్త్ర రీత్యా గృహములు నిర్మించాలని తలచినపుడు తప్పనిసరిగా పూర్తిగా శాస్త్ర సమ్మతముగా గృహములు నిర్మించుకోడం సరియైన విధానము కదా, కావున ఇకపై గృహములు నిర్మించువారు పూర్తిగా వాస్తు శాస్త్రంపై అవగాహన కలిగిన వారిని లేదా మంచిపేరు గల వాస్తు శాస్త్రవేత్తను గృహమునకు ఆహ్వానించి అతనిచే తగిన గృహ ప్లానును పొంది గృహములను నిర్మించడం ద్వారా భవిష్యత్తులో తగిన సత్ఫలితములను పూర్తిగా అందుకోవచ్చును. అయితే దురదృష్ఠవశాత్తు ప్రస్తుతం కొందరు ధనమునకు వెరచి మంచి వాస్తు పరిజ్ఞానము కలిగిన వాస్తుశాస్త్రవేత్తను పిలిపించక ఏదో ఒకటి రెండు వాస్తు పుస్తకాలు తిరగేసి తామే వాస్తు ప్లానులు గీచుకొని రకరకాల బాధలకు గురి అవుతున్నారు. ఇకపై ఇటువంటి పరిస్థితులు మీకు రాకుండ జాగ్రత్తలు తీసుకొని చక్కటి గృహప్లానులు పొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని ఆశిస్తాను.





దయచేసి పైపటములోగల మార్పును గమనించండి. 1వ నంబరు పడకగది తలుపు (ద్వారము) ఆగది యొక్క ఆగ్నేయభాగమునుంచి ఈశాన్యభాగమునకు జరగడం గమనించారు కదా. ఇలా గదికి కూడా ఈశాన్యభాగము ద్వారం రావడం వలన అనేక శుభములు ఆగదిలో ఉన్నవారికి జరగడం కద్దు

అయితే తప్పనిసరిగా గదికి ఇలా ఈశాన్యభాగమునే ద్వారం రావడం అవసరమా । లేదా అనే విషయము ఇప్పుడు గమనిద్దాము. ముందుగా అనుకున్నట్టుగా చిన్నపాటి తలనొప్పులను ఈగది ద్వారము తెస్తుందనే విషయము అనుకున్నదే కదా। ఇప్పుడు మనం ఒక పటము ద్వారా తెలుసుకుందాము.




పై పటమును గమనిస్తే గృహమునకు మద్యలో లావుపాటి నల్లటి చుక్కల గీత గృహమును రెండు భాగములుగా చేయడం చూడండి. ఇది మీకు అర్థం కావడం కోసం మరియు మీ అవగాహన కోసం మార్కు గీసినది. గీతకు ఎడమ ప్రక్క ఉన్న భాగము గృహము యందలి ఉత్తర భాగముగాను మరియు గీతకు కుడి ప్రక్క ఉన్న భాగమును గృహము యందలి దక్షిణ భాగముగా తెలుసుకోవాలి. ఈ ఉత్తరభాగములో ద్వారములు ఎటువచ్చినను ఈశాన్యము ప్రక్కకు వచ్చినట్టుగా అర్థం అగును. కావున ఈ ఉత్తరభాగంలో ద్వారములను ఎటు ప్రక్క ఏర్పాటు చేసుకున్ననూ అభ్యంతరము లేదని కొందరు వాస్తు శాస్త్రపరిశోధకులు తెలపడం జరుగుచున్నది. వీరి వాదనలో మరియు వీరి పరిజ్ఞానములో తప్పులేదు, ఒక విధముగా చూస్తే వీరు చెప్పిన సిద్ధాంతము సరియైనదే. కానీ ఇక్కడ మనం శాస్త్రం యొక్క లోతు పాతులను స్పృశిస్తున్నాము.

ఉదాహరణకు ఇద్దరు వ్యక్తులు రెండు గదులను కిరాయికి (రెంటుకు) తీసుకున్నారని భావిద్దాము. ఒక గదికి తూర్పు ఈశాన్యమున ద్వారము కలదు. ఇంకొక గదికి తూర్పు ఆగ్నేయమున ద్వారం కలదు. ఈ ఇరువురు వ్యక్తులు వేరే వేరేగా ఉంటున్నారు. ఇరువురికి ఎటువంటి సంబంధంలేదు. ఈ క్రింది పటము ద్వారా వారు ఉన్న గదులు, ద్వారములు గమనించండి.




పైన కనిపించు రెండు గదులు ఇరువురు వేర్వేరు వ్యక్తులకు సంబందించిన గదులు. 1వనెంబరు


గదిలో రామారావుగారు ఉన్నారు. 2వనెంబరు గదిలో సుబ్బారావుగారు ఉన్నారు. రామారావుగారు గది బయటకు వెళ్ళు ద్వారము తూర్పు ఆగ్నేయమున కలదు. సుబ్బారావు గారి గది బయటకు వెళ్ళు ద్వారము తూర్పు ఈశాన్యభాగమున కలదు. ఈ ఇరువురిలో మంచి ఫలితాలు ఎవరికి వస్తాయి. మీకు ఒక విషయము బాగా తెలుసు ఈశాన్య నడక శుభకరమైనది. ఆ నడక వల్ల మంచి శుభములు కలుగుట జరుగుతుంది, రెండవది తూర్పు ఆగ్నేయ నడక వల్ల అనేక దుష్ఫలితాలు సంభవిస్తాయని తెలుసు. రామారావుగారికి బాగా జరుగుతుందా లేదా సుబ్బారావుగారికి బాగా జరుగుతుందా అంటే మీరు తక్షణమే సుబ్బారావుగారికి బాగా జరుగుతుందని ఠకీ మని చెబుతారు.

ఇక్కడ మనము ఒక విషయమును గమనించాలి. రామారావు గారికి సరిగా జరుగనప్పుడు అనగా తూర్పు ఆగ్నేయ ద్వారము గల గదిలో ఉన్న వారికి సరిగా జరుగనప్పుడు ఇంతకుమునపు మనముచూసిన గృహములో అనగా గృహమును రెండు భాగములుగా విభజించురేఖ ఉన్నటువంటి గృహము(వెనుక పేజీ యందలి గృహము) లో పడకగది 1అని వేసిన గదిలో ఉన్నవారికి భాగుగా జరుగుతుందని అంటే ఎలా నమ్మగలము.


ఇక్కడ ఒక విషయమును పరిగణనలోకి తీసుకోవాలి. ఒకటే గృహములో గల గదులకు తూర్పు మధ్యమునుంచి ఈశాన్య దిక్కుకు వెళ్ళు గదికి ద్వారము తూర్పు ఈశాన్య ప్రక్కన ఉన్ననూ లేదా తూర్పు ఆగ్నేయ ప్రక్కన ఉన్ననూ (జాగ్రత్తగా గమనించండి) చెడు ఫలితాలు దరిచేరవు. కానీ మనిషివేరు మనిషినీడ వేరు అలాగే ఈగదిలో ఉన్నవారికి కూడా చాలా చిన్నపాటి సమస్యలు ఉత్పన్నం కాగలవు. అటువంటి చిన్నపాటి సమస్యలు కూడా రాకూడదనే ఉద్ధేశ్యముతో ప్రతి గదికి ఈశాన్యభాగముయందే ద్వారము ఏర్పాటు చేసుకోమని తెలపడం జరిగినది.

ఒకవేళ మీగృహము యందలి వాయవ్య గదికి తూర్పు ఆగ్నేయ ద్వారము ఉన్నట్లయితే దాని గురించి మదనపడటం చేయవద్దు కానీ క్రొత్తగా మీరు గృహము నిర్మించదలిస్తే వాయవ్య గదికి కూడా తూర్పు ఈశాన్య భాగముయందే ద్వారము వచ్చులాగున జాగ్రత్తలు తీసుకోండి.

ఇంత చిన్న విషయానికి ఇంత వివరణగా రాయవలసిన అవసరము కలదా । ఈ ప్రశ్న మీకు ఉదయించవచ్చు. ఒక చిన్నపాటి దోషము గృహములో సంభవించినచో అప్పుడు మనం ఇంతగా చర్చించినటువంటి ఇంత చిన్న విషయమే బ్రహ్మాండము బ్రద్దలయినట్లుగా మేరు పర్వతము కంటిముందు ఉన్నట్లుగా దిక్కుతోచని పరిస్థితులలో పడిపోగలము. ఆ చిన్న పొరపాటు ఏమిటో ఇపుడు తెలుసుకుందాము. నైఋతి పడకగది కన్నా వాయవ్య పడకగది ఉత్తర దక్షిణ కొలతలు ఎక్కువగా ఉన్నట్లయితే కొంపకొల్లేరగును. సరే మీకు ఈ విషయము అవగతము కాకపోయినట్లయితే పటము రూపకంగా ఈవిషయాన్ని సవివరంగా తెలుసుకుందాము.




పై పటములో రెండవ నెంబరు పడకగది (నైఋతి పడకగది) చిన్నదిగా ఉండి వాయువ్య పడకగది పెద్దగా ఉన్నది. వాయవ్య పడకగది (ఒకటవ నెంబరు పడకగది) కి ద్వారము తూర్పు ఆగ్నేయమునందు కలదు. ఈ ద్వారము అక్షరాల కీడు కలిగించునటువంటిది. మీకు ఇంకా బాగా అవగాహన కలగవలెనంటే ఈ గృహమునకు మధ్య ఒక గీతను ఇప్పుడు గీద్దాము. దాని ద్వారా మీకు విషయము పూర్తిగా అవగతమవుతుందని భావిస్తాను.




ఇప్పుడు గృహమునకు ఖచ్చితంగా మధ్య భాగమునకు ఒక గీతను చుక్కల రూపంలో చూపడమైనది. ఈ చుక్కల గీతకు ఉత్తరము ప్రక్క గల ద్వారమును శుభద్వారముగా తెలుసుకున్నాము. ఇప్పుడు మీరు పటమును నిదానముగా జాగ్రత్తగా పరిశీలన చేయండి. ఈ చుక్కలగీతను దాటుకొని దక్షిణము ప్రక్కకు ద్వారము ఉండడమును గమనించవచ్చును. ఈ ద్వారము ఖచ్చితముగా వాయవ్య గదికి తూర్పు ఆగ్నేయ ద్వారము అగును.


ఇంతకు మునుపు అనుకున్నట్లుగా ఈ ద్వారము కీడు చేయదని తలచి నిర్లక్ష్యము వహించరాదు. ఈపై కనిపించు వాయవ్య గది తూర్పు ఆగ్నేయ ద్వారము నీచమైనది. ఇంకా ఖండితముగా చెప్పవలెనంటే తూర్పు ఆగ్నేయ ద్వారము వల్ల ఎటువంటి అశుభపరిణామములు జరుగునో, అటువంటి అశుభపరిణామములన్నియూ ఈ ద్వారము ద్వారా సంభవించును. తస్మాత్ జాగ్రత్త! తెలిసీ తెలియని వాస్తు పండితులతో మీ గృహములను పరిశీలన చేయిస్తే ఎంత ప్రమాదమో దీని ద్వారా చక్కగా తెలిసివుంటుంది. శాస్త్రము చాలా తోతైనది. ప్రతి ఒక విషయాన్ని గమనములోకి తీసుకొని మంచి అనుభవజ్ఞుడైన వాస్తుశాస్త్రవేత్తచే మీ గృహమును

పరిశీలింపచేయించుకొని చక్కటి ఫలితములను పొంది మీకుటుంబసభ్యులతో సుఖపడుదురని భావిస్తూ విషయాన్ని విశదీకరంగా వివరించడమైనది.

కర్ణాటక రాష్ట్రం హాసన్ పట్టణంలో ఓ మందుల వ్యాపారికి అనేక రీతిలో కష్టములు సంభవించెడివి. ఈయన పేరు నాగరాజ.(అసలు పేరు కాదు) ఈయనకు వాస్తుపై విపరీతమైన నమ్మకం కలదు.మంచి ఫలితములు రాక తల్లడిల్లిపోయిన ఇతను అనేకమంది వాస్తు శాస్త్రవేత్తలకు తన గృహమును చూపించి సవరణల పేరిట అనేక మార్పులను గృహమునకు చేయించి విపరీతమైన ధన నష్టమును, తన గృహమునకు చుట్టు ప్రక్కల వారి ఎగతాళి మాటలకు, వెకిలి నవ్వులకు విసిగి వేసారి పోయి బేజారెత్తిస్తున్న పరిస్థితులతో దిక్కు తోచక తల్లడిల్లిపోయెడివాడు. ఇతను గృహమును నిర్మించి ఐదు సం॥లు అయ్యేను. ధనము బాగా ఖర్చు పెట్టి అత్యంత సుందరంగా గృహమును నిర్మింపచేసుకొనెను.గృహములో చేరినప్పటినుంచి అనేక ఈతి బాధలకు గురిఅయ్యి ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి అయిన వారు, కానివారు అందరిమధ్య అవమానానికి గురి అయి ఒకానొక సమయంలో జీవితాన్ని చాలించాలని నిర్ణయించుకొనెను.

ఇతని ఆప్తమిత్రుడు బెంగుళూరు నుంచి ఓ పనిపై హాసన్‌కు వచ్చి ఒకశుభముహూర్తమున పలకరింపు కోసం నాగరాజ ఇంటికి వచ్చెను. ఆప్తమిత్రునితో నాగరాజ తన పరిస్థితులన్నింటినీ వివరించి బోరుమని విలపించెను. అందులకు చలించిన ఆ ఆప్తమిత్రుడు నీగృహమును వాస్తుశాస్త్రవేత్తకు చూపించ రాదా। అని అడిగిన ప్రశ్నకు ఎందరో వాస్తు శాస్త్రవేత్తలు తన గృహమునకు వచ్చి అనేక మార్పులు చేర్పులు చేయించి విపరీతమైన ధన నష్టములు తెప్పించారు. సమాజంలో ఎంతయో అవమానమునకు గురిఅయ్యాను. ఇక నాకు భవిష్యత్తుపై ఆశలేదు. జీవితంపై విరక్తి కలిగినది అని గద్గద స్వరంతో తెలిపి వాపోయెను

ఓ మంచి అనుభవజ్ఞుడైన వాస్తుశాస్త్రకు నీవు గృహమును ఎందుకు చూపించలేదు, ధనమునకు కక్కుర్తి పడి గొప్ప పేరు ప్రతిష్టగల వాస్తుశాస్త్రవేత్తచే నీ గృహమును పరిశీలన చేయించలేదు. అలా చేయించి ఉంటే ఎంతో ముందుగనే నీకు అనేక శుభఫలితములు వచ్చి ఉండెడివి. నీ కీడంతయూ తొలగిపోయి నీవు సుఖపడువాడవు. నీకక్కుర్తి బుద్దే నిన్ను నాశనం చేసినది.ఇప్పటికైనా నిద్రమేలుకో। అజ్ఞానమును తొలగించుకో। అని తెలిపి తనకు తెలిసిన ఒక అనుభవజ్ఞుడైన వాస్తుశాస్త్రవేత్తకు ఫోన్ చేసి వెంటనే హాసన్‌కు రమ్మని కోరి, అతనిచే తన మిత్రుని గృహమును పరిశీలన కావించెను.





పైపటము యొందలి పడక గదుల నిర్మాణమును నాగరాజ కావించెను.ఈ రీతిలో రావడం వలన రెండవ


నెంబరు పడక గదిలో (నైఋతి పడక గది) నాగరాజ పిల్లలు పడుకునేవారు ఒకటవ నెంబరు పడకగదిలో (వాయవ్య పడకగది)లో నాగరాజ దంపతులుపడుకునేవారు. ఈగదికి బయటకు వెళ్ళు ద్వారము తూర్పు ఆగ్నేయ భాగములో నిర్మించిరి. అత్యంత సూక్ష్మరహస్యమైన వాయవ్య దోషము కూడా ఈ గృహమునకు వచ్చెను.

వాయవ్య దోషము తూర్పు ఆగ్నేయ దోషము కలవడంతో అనేక బాధలకు నాగరాజ గురిఅయ్యెను.

అత్యంత సూక్ష్మమైన ఈ రహస్యమును కొందరు వాస్తు శాస్త్రవేత్తలు గమనించలేకపోయారు. ఈ వాస్తు దోష సవరణ కావించిన పిదప నాగరాజ పరిస్థితి తిరిగి పుంజుకొని సంతోషమంటే ఏమిటో చూసెను.





నాగరాజ గృహమునకు చేసిన మార్పులను గమనించండి. ఈ పై మార్పుల వల్ల అతని దరిద్రమంతయూ తొలగి అదృష్టం వరించెను. సూక్ష్మమైన అతి రహస్యమైన అదృశ్య రూపములో ఉన్న వాయవ్య దోషమూ, తూర్పు ఆగ్నేయ ద్వార దోషము తొలగిపోయి అతని దరిద్రము నశించెను. అతి సూక్ష్మరహస్యమైనటువంటి ఆ దోషమును కూడా ఇక్కడ మనం తెలుసుకుందాము.




లావు పాటి బాణం మార్కును గమనిస్తే కనిపించనటువంటి వాయవ్య దోషము తెలియును.


527పేజీల **శుభవాస్తు** పుస్తకంలో అనుభవజ్ఞుడైన వాస్తుశాస్త్రవేత్తచే పరిశీలన చేయించుకోమని పదే పదే తెలపడమైనది. అందుకే కాబోలు శుభవాస్తు పుస్తకం మేము ఎవ్వరమూ ఊహించని రీతిలో అమ్మకాలను సాధించుకొన్నది.

ఇంతవరకు మీరు తూర్పు దిక్కును చూస్తూ ఉండు పడక గది గురించి తెలుసుకున్నారు. ప్రస్తుతం మీరు ఉత్తర దిక్కును చూస్తూ ఉన్న పడకగది గురించి తెలుసుకుందాము. (దీని అర్థం పడకగది నుండి బయటకు వచ్చు మార్గం తూర్పు దిక్కుగా లేదా ఉత్తర దిక్కుగా ఉండడం అని గమనించాలి.)




ఉత్తర దిక్కు గృహము వారు పైమేరకు గృహము నిర్మించి పడకగదులను పైపటములో చూపిన మేరకు నిర్మించినచో ఏ తొందరా లేదు. రెండు గదులకూ ద్వారములు ఉత్తర ఈశాన్యభాగములో వచ్చినవి. ఒకటవ నెంబరు పడకగదిని ఆగ్నేయ పడకగదిగాను, రెండవ పడకగదిని నైఋతిపడకగదిగాను తెలుసుకోవచ్చును.


ఎక్కువశాతం ప్రజలు ఆగ్నేయభాగంలో పడకగదిని కాక వంటగదిని నిర్మించుకొని వాడుకోవడం కద్దు. అయితే తక్కువశాతం ప్రజలు వంటగదిని వయవ్య భాగంలో వేసుకొని రెండవ పడకగదిని ఆగ్నేయభాగంలో వేసుకోవడం జరుగుచున్నది. ఇలా నిర్మించు సమయంలో అతి జాగ్రత్తలు తీసుకోవడం ప్రశస్థమైనది.కొన్ని విషయాలలో అతి జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తరోత్తరా క్షేమకరము. ప్రస్థుతం ఇదే విధానములో కొందరు గృహస్థులు చేస్తున్న పొరపాట్లను గమనించండి.




కొందరు గృహస్థులు పై నమూనా పటము మేరకు ఆగ్నేయ పడకగది ద్వారమును ఇలా కూడా ఏర్పాటు చేసుకుంటారు. అప్పుడు ఆగ్నేయ పడకగదికి ద్వారము ఉత్తర వాయవ్య భాగమున వచ్చును. ఉత్తర వయవ్య

నడక దోషమే కదా।


ఇంతకుమునుపు మనం తెలుసుకున్నట్లుగా గృహమును రెండు భాగములుగా చేసినప్పుడు ఉత్తరభాగం లేదా తూర్పుభాగమున ద్వారములు వచ్చిన అది శుభద్వారముల క్రిందనే పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందని తెలుసుకున్నాము. అయితే ఈవిషయంలో మాత్రం అతి జాగ్రత్తలు తప్పనిసరి. ఏ చిన్నపొరపాటు సంభవించిననూ అనేక విధాల నష్టాలను, కష్టాలను రుచిచూడవలసి ఉంటుంది. ఇప్పుడు మనం ఈగృహమును రెండు భాగములు చేస్తునట్లుగా మధ్యలో ఒక గీతను గీసి సరియైనదో కాదో తెలుసుకుందాము.




పై పటములో మనం గృహమును రెండు భాగాలు చేస్తున్నట్లుగా మధ్యలో ఒక చుక్కల గీతను ఉంచాము. దీనిని బట్టి చూస్తే గృహమును రెండు భాగాలుగా తెలుసుకున్నప్పుడు మొదటి భాగము తూర్పుభాగము గానూ, రెండవ భాగం (క్రిందిభాగము) పశ్చిమభాగముగానూ తెలుసుకోవాలి. తూర్పుభాగంలో ఉన్నటువంటి ద్వారము నీచద్వారము కాదు.


కానీ ఒక చిన్నపొరపాటు చేయటం వల్ల ఈమొత్తం కుటుంబ క్షేమము తలక్రిందులయ్యే పరిస్థితి ఎదురుకావచ్చు. అది ఎలాగో ఇప్పుడు గమనిద్దాము.

నైఋతి పడకగది (పడకది 2) వైశాల్యం కాస్త తగ్గి ఆగ్నేయ పడకగది (పడకగది 1) వైశాల్యం పెరిగినచో అనేక బాధలకు గురి అగుదురు.





పై పటములో నైఋతి పడకగది వైశాల్యం తగ్గి ఆగ్నేయ పడకగది వైశాల్యం పెరిగినది. ఆగ్నేయ పడకగదికి

ద్వారము ఉత్తర వాయవ్యంలోనే ఉన్నది. ఇప్పుడు ఈగృహమును రెండు భాగములుగా చేస్తున్నట్లుగా ఒక గీతను ఉంచి గమనిద్దాము.





చాలా నిదానముగా పటమును గమనించండి. గృహము మధ్యభాగమున గీతను ఏర్పాటు చేయడం వలన ఆగీతను దాటి తూర్పు ప్రక్కన ఉన్న ద్వారము పశ్చిమభాగమునకు జరిగినట్లుగా స్పష్టంగా తెలియుచున్నది.

తద్వారా ఉత్తర వాయవ్య నడక మరియు అతి సూక్ష్మమైనటువంటి, రహస్యమైనటువంటి అదృశ్యరూపంలో ఉన్నటువంటి ఆగ్నేయభాగ దోషము ను గృహస్థులు అనుభవించి అనేక రీతులా కష్టములు రుచిచూడగలరు. ఒకవేళ ఇదే గృహములో ఆగ్నేయ పడకగదికి ఉత్తర వాయవ్య ద్వారము కాకుండా ఉత్తర ఈశాన్య ద్వారమును ఏర్పాటు చేసినట్లయితే మంచి ఫలితములు పొందగలరు. ప్రస్థుతం మనం ఒక బాణం గుర్తు ద్వారా అదృశ్య రూపంలో ఉన్న ఆగ్నేయ భాగం దోషం గురించి తెలుసుకుందాము.





పైపటము ద్వారా బాణము గుర్తు కలిగిన ఆగ్నేయభాగ దోషమును గమనిస్తున్నారు. ఇప్పుడు మనం సవరణ కావించిన పటమును చూద్దాము. మార్చినటువంటి ద్వారమును గమనించారుకదా।





ఇప్పటివరకు మనం కేవలం పడకగదుల విషయం మాత్రమే తెలుసుకుంటూ వస్తున్నాము. హాలు యందలి ద్వారము ఎక్కడ ఉన్నది అనే విషయాన్ని చర్చించలేదు. ఇంతవరకు ఆవిషయం అప్రస్తుతం కనుక చర్చించనూలేదు మరియూ పటములయందు ఆద్వారముల స్థానములను కూడా తెలియపరచలేదు.

ఇలా పై పటంలో రెండు పడకగదుల నిర్మాణం ఏర్పడి హాలు యందు ద్వారమును ఉత్తరభాగంలో ఏర్పాటు చేసుకున్నట్లయితే వాయవ్య ఆగ్నేయ నడకలు గృహములో ఏర్పడును. కావున ఇక్కడ కూడా ఆవిషయంలో అతి జాగ్రత్తలు తీసుకోకతప్పదు.




పై పటములో గృహమునుంచి బయటకు వెళ్లు ద్వారమును ఉత్తర భాగంలో ఏర్పాటు చేసుకున్నారు. తద్వారా వాయవ్య ఆగ్నేయ నడకలు గృహములో ఏర్పడినవి. ఇలా కాకుండా గృహమునుంచి బయటకు వెళ్ళు ద్వారము కూడా ఉత్తర ఈశాన్య భాగంలో ఉన్నప్పుడు వాయవ్య ఆగ్నేయనడకలు గృహములో రాకుండా ఈశాన్యనడకలు ఏర్పడి సంతోషకరమైన జీవితమును గృహస్థులు అనుభవిస్తారు.

1వ నెంబరు పడకగదిలో ఉన్నవారు గృహము దాటి బయటకు వెళ్ళవలెనంటే, ఆగ్నేయ, వాయవ్య నడకలు వస్తున్నాయి. 1వ నెంబరు పడకగదికి ఉత్తర ఈశాన్య ద్వారము కలదు. గృహమునకు ఉత్తర ద్వారము కలదు. తద్వారా ఆగ్నేయ, వాయవ్య నడకలు రాగలవు జాగ్రత్త.




ఇలా గృహములో ఈశాన్య నడకలు రావడం ద్వారా గృహస్థులు అన్ని విషయాలలో అభివృద్ధిని సాధించుకోగలరు.

కొత్తగా మెడిషిన్‌లోకి ఒక విధ్యార్థి ప్రవేశించాడు. అనగా మొదటి సంవత్సరం యం.బి.బి.యస్ ప్రారంభ తరగతికి హాజరయ్యాడు. ఉపాధ్యాయుడు మనిషికి ఎన్నిరోగాలున్నాయి అని అడిగిన ప్రశ్నకు ఆ విద్యార్థి ఓ పదిదాకా చెప్పాడు. ఉపాధ్యాయుడు ఆ విద్యార్థికి ఒక కాగితం ఇచ్చి మనిషికి వచ్చు రోగాలన్నింటినీ వ్రాయమని తెలిపెను. ఆవిద్యార్థి పది రోగాలను మించి వ్రాయలేకపోయాడు. సహవిద్యార్థుల సహాయం తీసుకోమని ఉపాధ్యాయుడు తెలపడంతో విధ్యార్థులందరూ ఏకమై రోగాల లిస్టు వ్రాయటం మొదలుపెట్టారు. తలకాయలు పెరగడంతో రోగాలసంఖ్య పెరుగుతూ ఇచ్చిన కాగితం నిండిపోయినది. ఉపాధ్యాయుడు ఇంకొక కాగితంను ఇచ్చెను. అలా సాయంత్రం వరకు ఇస్తూనే ఉన్నాడు. ఇక అందరూ రోగాలను వ్రాయలేక రోగాలపాలై, మనిషికి వచ్చు రోగాలను కాగితంలో వ్రాయలేము పుస్తకంలో అయితే వ్రాయవచ్చునని సందేహం వెలుబుచ్చి అలసిపోయి పడిపోయిరి.

మనిషికి వచ్చురోగాలను వ్రాయవచ్చునేమో కానీ వాస్తు శాస్త్రంలో ఉన్నటువంటి కాంబినేషన్లను వ్రాయడానికి కష్టమనే చెప్పాలి. ఎన్నో అరమరికలతో, కాంబినేషన్లతో కూడినటువంటిదే వాస్తుశాస్త్రము.

**సులభరీతిన వాస్తుశాస్త్ర పూర్తి సారాంశమును ఒకటి రెండు పుస్తకములలో వ్రాయటం కష్టము. అలాగే గృహస్థులు తాము పడుతున్న బాధలకు తమ గృహములో ఏదోషము వల్ల కారణభూతులై అనుభవిస్తున్నారో తెలుసుకోలేక ఒకటి రెండు సమస్యలను గుర్తించి మార్పులు చేసుకొని సత్ఫలితములురాక వాస్తుశాస్త్రంపై నమ్మకమును కోల్పోతున్నారు.**

తగిన వాస్తుశాస్త్రవేత్త మీగృహమునకు వచ్చి పరిశీలన కావిస్తే మీ గృహములో గల దోషమును చిటికెలో పట్టుకోగలడు. విజ్ఞులు, తెలివైనవారు, అనువజ్ఞులు, సమాజానికి పనికి వచ్చువారు, తమపిల్లల భవిష్యత్తును బంగారు రూపకంగా తయారుచేయదలచినవారు వాస్తు సిద్ధాంతికి ఇచ్చు రుసుముకు వెరవక మంచి అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్తను తమ గృహమునకు పిలిపించి, తగిన సవరణలను పొంది ఆ సవరణలను కావించి తమ సమస్యలన్నింటినీ రూపుమాపుకొని సుఖజీవనాన్ని అనుభవింతురు.

# బాత్ రూమ్

పూర్వకాలంలో బాత్‌రూమ్‌లను గృహములలో నిర్మించువారు కారు. అంతెందుకు ప్రస్తుతం నేడు కూడా గ్రామాలలో బాత్‌రూమ్‌ను గృహము బయటనే నిర్మించుచున్నారు. ఇందుకు అనేక కారణాలు కలవు. మొదటిగా ఆరోగ్యం, రెండవది శుభ్రత, వాసన, వీటినన్నింటినీ పరిగణనలోనికి తీసుకొని పెద్దవారు, పూర్వీకులు బాత్‌రూమ్‌ను గృహము బయట నిర్మిస్తూ వచ్చారు. ఈ బాత్‌రూమ్‌లనే ప్రస్తుతం ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలుస్తున్నారు. బచ్చలి, జాలాట,నీళ్ళగది,స్నానాలగది ఇలా రకరకాలుగా అనేక ప్రాంతాలలో వాడుకలో ఉన్నవి. ఎలా అయితేనేం ఇక్కడ మనం మాత్రం బాత్‌రూమ్ అని పిలుచుకుందాము.

దినాలు మారుతూ వచ్చినవి. జనాభా పెరుగుతూ వచ్చినది. స్థల ప్రభావం వలన విశాలమైన గదుల నిర్మాణము విశాల గృహాలు నిర్మించడానికి స్థల కొరత ఏర్పడినది.

ఒక చక్కటి గృహము నిర్మించుకొని అందులో పచ్చిక బయళ్లు ఏర్పాటు చేసుకొని వృక్షాలు నాటి ప్రశాంత వాతావరణం కలుగజేసుకొని సుఖపడాలని ఎందరికో కోరిక ఉంటుంది.కానీ అది తీరే ఉపాయం ఎలా? ఏం చేస్తాము ఉన్నంతలో సర్దుకొని వూడిగం చేయాల్సిన పరిస్థితి వచ్చింది. 10x10 అడుగుల గదిలో జీవనం చేయాల్సిన పరిస్థితులు దాపురించాయి. కొద్ది సంవత్సరాల తరువాత 6x4 అడుగుల గదిలో నివాసము ఏర్పరచుకోవలసి వస్తుంది.

మీరు నమ్మండి,నమ్మకపోండి,ప్రస్తుతం జపాన్ దేశపు రాజధాని టోక్యోలో 6x3 అడుగుల గదిని బాడుగకు (కిరాయికి) ఇస్తున్నారు. ఎత్తు ఐదు అడుగులు. కొద్ది దినముల తర్వాత ఎత్తు ఐదు అడుగులనుంచి మూడు అడుగులకు దిగుతుంది. ఏం చేయాలి స్థలము లేదు. జనం పెరిగిపోతున్నారు. ఈవిధానం భారతదేశంలో రాదు అని అనుకోరాదు. ప్రస్తుతం ముంబాయి మహానగరంలో ఇటువంటి పరిస్థితులు కానవస్తున్నాయి.

ఇటువంటి పరిస్థితులకు కొద్ది రోజులు మన మనస్సు ఒప్పుకోక పోవచ్చు అయితే దినాలు గడుచుకొద్ది ప్రతి ఒక పరిస్థితిని ఒప్పుకోవలసి వస్తుంది. లేదంటే ఇది ఏమైనా మంచి కాలమా? 6x4 అడుగుల గదిలో కాలం వెళ్ళదీయాలంటే ఎంతటి బాధకు మనస్సు గురి అవుతుందో అనుభవించే వారికి తెలుస్తుంది. ఎక్కువ తక్కువ మాట్లాడితే అది సమాధిలా అనుకోవచ్చుకదా। సమాధి కూడా దగ్గర దగ్గరగా ఇదే కొలత కదా।

పోయిన వారు పుణ్యాత్ములు అని వూరకే అనలేదు. మనం బ్రతికి ఉండి ఇంకా ఎటువంటి దినాలను చూడవలసి వస్తుందో అని ఆందోళనగా ఉంటుంది.

స్థలము ఎక్కువ ఉన్నవాళ్లు గృహము బయట స్నానాల గదిని నిర్మించుకోవచ్చును. ప్రస్థుతం స్థల కొరత ఉన్నందు వలన మరియు ముఖ్యంగా కొరత లేని దొంగలవల్ల స్నానాల గదిని గృహములోనే నిర్మించుకోవలసి వస్తున్నది. ఈస్నానాలగదిని గృహములో నిర్మించదలిస్తే వాస్తుశాస్త్రరీత్యా నిర్మించుకోవడం చాలా మంచిది.

పడకగదిలో స్నానాలగదిని నిర్మించదలిస్తే అతిజాగ్రత్తలు తీసుకోవడం వలన శుభమే. ఇందుకుగాను వాస్తుశాస్త్రంలో ప్రత్యేకంగా కొన్ని మెళకువలు తెలియపరచపడమైనది.

పడకగదిలో బాత్‌రూమ్ ఉండడమును మాస్టర్ బెడ్‌రూమ్ అని పిలుస్తారు. లేదా అటాచ్డ్ బాత్‌రూమ్ అని పిలుస్తారు.

పడకగదిలో బాత్‌రూమ్ ఉండడమును రెండు విధాలుగా తెలుసుకో వచ్చును.

1. గది నిర్మాణము దాటి ఏర్పాటు చేసుకున్న స్నానాల గది.

2. గది నిర్మిణములోనే ఏర్పాటుచేసుకున్న స్నానాలగది.


ఎక్కువ భాగము గది నిర్మాణము దాటి ఏర్పాటు చేసుకున్న స్నానాలగదులే ఎక్కువగా కనిపిస్తాయి. కొన్నిచోట్ల మాత్రమే గది నిర్మాణంలోనే ఏర్పాటు చేసుకున్న స్నానాల గదులు కనిపిస్తాయి. ఈ రెండింటి విషయాల లోను వాస్తుశాస్త్రరీత్యా జాగ్రత్తలు తీసుకోవడం శుభకరము.

ఈనాడు మీరు తీసుకొనే జాగ్రత్తల వలన మీకు కలిగిన సంతానం మరియు వారికి కలుగబోయే సంతానము మరియు వారి సంతానం కూడా సుఖపడుదురని భావిస్తూ అతి సూక్ష్మవిషయాలను కూడా మీకు వివరంగా తెలియజేయాలని ఉవ్విళ్లూరుతూ వివరించడమైనది. శాస్త్రం బాగా తెలిసిన వారికి ఇది చదవడానికి బేజారుగా ఉండవచ్చునేమో? అయితే శాస్త్రం తెలియనివారికి పూర్తి సహాయకారిగా ఉంటుందని భావిస్తున్నాము. ముందునుంచి మన దృష్టి ఒకటే కదా। ఎప్పటికీ శాస్త్రంపై అవగాహనలేని వారిని దృష్టిలో ఉంచుకొని శాస్త్రంపై చర్చ సాగిస్తూ పుస్తకమును విడుదల చేయడం జరుగుతున్నది.

అందుకే కాబోలు ప్రస్తుతం నేడు మార్కెట్‌లో శుభవాస్తు సిరీస్ పుస్తకములకు విపరీతమైన డిమాండ్ కలిగి అద్భుతంగా అమ్ముడవుతున్నవి. అందుకోసం ముందుమాటలో నా రచనలను కొని నన్ను ప్రోత్సహిస్తున్న పాఠకదేవుళ్లకు ధన్యవాధములు తెలుపుకుంటున్నాను. 527 పేజీల "శుభవాస్తు" పుస్తకము కొని చదివిన వారు నన్ను ఎన్నో రీతులా పొగుడుతున్నారు. "శుభవాస్తు సలహాలు" చక్కగా అమ్ముడుపోతున్నది. "వీధిపోట్లు–ఫలితములు" పుస్తకము సాధించిన అమ్మకాలను చూసి మేమే నమ్మలేకపోతున్నాము. "వాస్తు ప్రశ్నలు – సమాధానములు" . ఈపుస్తకము యందలి రచన వాస్తుశాస్త్ర చరిత్రలోనే అత్యంత ఆహ్లాదకరంగా సాగినదని కితాబు సంపాదించుకొన్నది. "వాస్తు విశేషాలు" ఎన్నో విషయాల క్లుప్త సంపుటి అనే పొగడ్తను సంపాదించుకొన్నది.

ప్రతి ఒక్క పుస్తకము అమ్మకాలలో వాటి రికార్డులను అవే బ్రద్దలు కొట్టుకుంటున్నాయి. అతిగా చెప్పుకోవడంకాదు గానీ ఈపుస్తకముల అమ్మకము మాకు పూర్తి సంతృప్తిని అందించినది. ఈ సంతృప్తిని అందించినది ఎవరనుకుంటున్నారు, మీరే।

ఇప్పుడు మనం గది నిర్మాణముదాటి ఏర్పాటు చేసుకున్న స్నానాలగది గురించి తెలుసుకుందాము.





పై గమనిస్తున్న బెడ్‌రూమ్‌కు బాత్‌రూమ్ దక్షిణ ఆగ్నేయమున కలదు. ఈ దక్షిణ ఆగ్నేయమున గల బాత్‌రూమ్‌కు దారి ఎక్కడ ఉంది అనేది ప్రధానమైన విషయము.

కొందరు వాస్తుశాస్త్రవేత్తలలో ఒక అపోహ కలదు. "పడకగదికి గల ద్వారమును మాత్రమునే వాస్తుశాస్త్రరీత్యా ఏర్పాటు చేసుకోవలెను. పడకగదిలోగల బాత్‌రూమ్‌కు ద్వారము ఎక్కడ ఉన్ననూ యోచన చేయవలసిన పనిలేదు". ఈ అపోహ సరికాదని నా అభిప్రాయము.

ద్వారము ఉన్న తరువాత నడక వస్తుంది. నడక అన్న తరువాత వాస్తు పని చేస్తుంది. ఇక్కడ కో–రిలేటెడ్ మ్యాటర్‌గా ద్వారములు మరియు నడకలను తీసుకోవలయును. ఇప్పుడు మనం ముందు చూసిన బెడ్‌రూమ్ నుంచి బాత్‌రూమ్‌లోనికి వెళ్ళుద్వారమును గమనిద్దాము. ఒక వ్యక్తి తన బెడ్‌రూమ్ నుంచి బాత్‌రూమ్‌లోనికి


ఇలా క్రింద చూపిన పటము యందలి ద్వారము మేరకు బాత్‌రూమ్ లోనికి నడక సాగిస్తున్నాడు.

తూర్పు





ఈ పై మేరకు పడకగదినుంచి బాత్‌రూమ్‌కు ద్వారమును ఏర్పాటు చేసుకొని బాత్‌రూమ్‌లోనికి నడక సాగిస్తున్నాడు. ఇటువంటి ద్వారములు మంచిది కాదు. ఇలా కాకుండా ఈ ద్వారమును తూర్పు ప్రక్కగా జరుపుతూ ఏర్పాటు చేసుకున్నచో మంచి ఫలితములు వస్తాయి.

తూర్పు





పై పటంలో చూపిన విధంగా ద్వారమును మార్చుకున్నట్లయితే గృహస్థునికి శుభఫలితములు వస్తాయి.

తూర్పు




ఈపై బెడ్‌రూమ్‌కు బాత్‌రూమ్ తూర్పు ఆగ్నేయమున కలదు. ఇది కూడా పడకగది దాటి ఏర్పాటు చేసుకున్న స్నానాల గది నిర్మాణము. బాత్‌రూమ్‌లోనికి వెళ్లు ద్వారము విషయంలో కూడా జాగ్రత్త తీసుకోవాలి. ద్వారము దక్షిణ భాగమునకు దగ్గరగా ఉండరాదు. ద్వారము ఉత్తరం వైపు జరుగు కొద్ది మంచి ఫలితాలు ఉంటాయి.

తూర్పు





ఈ పై కనిపించు పడకగదికి బాత్‌రూమ్ నిర్మాణము దాటి బయట ఉన్నది. బెడ్‌రూమ్‌కు ఈశాన్య భాగమున బాత్‌రూమ్ కలదు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితులలో బాత్‌రూమ్ బెడ్‌రూమ్‌కు ఈశాన్యభాగములో అలాగే ఉంచదలిస్తే బెడ్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ కన్నను బాత్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ ఎక్కువ ఎత్తులో (మెరక)

లేకుండగా చూసుకోవాలి. బెడ్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ కన్నా బాత్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ తగ్గుగా (పల్లముగా) ఉండడం చాలా మంచిది. ఈ బాత్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ బెడ్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ కన్ననూ కనీసం ఆరు ఇంచులు పల్లముగా ఉండడం వలన ఇంకా మంచి ఫలితములు లభించగలవు.

ఒకవేళ తప్పనిసరి పరిస్థితులలో బాత్‌రూమ్‌ను తూర్పు ఈశాన్య భాగములో అలాగే ఉంచగలిగితే బాత్‌రూమ్‌కు వెళ్ళు ద్వారమును ఈశాన్య భాగములో ఏర్పాటు చేసుకోవడం చాలా మంచిది.


**మనం తెలుసుకుంటున్న ఈ విషయాలన్నీ బెడ్‌రూమ్ నిర్మాణము దాటి నిర్మాణము సాగించిన బాత్‌రూమ్‌ల గురించి. కానీ ఈ బాత్‌రూమ్ నిర్మాణములు గృహము యొక్క నిర్మాణము దాటి బయట ప్రక్కగా నిర్మించిన నిర్మాణములుగా మనం చెప్పుకోవడంలేదు. ఈ విషయము సదా గమనించాలి..**




ఈ పై కనిపించు బాత్‌రూమ్ నిర్మాణం బెడ్‌రూమ్‌ను దాటి నిర్మించినది. ఈ బాత్‌రూమ్ బెడ్‌రూమ్‌కు ఉత్తర ఈశాన్య భాగములో కలదు. బెడ్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ కన్ననూ బాత్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ ఎక్కువ ఎత్తులో (మెరక) లేకుండగా చూసుకోవాలి.

బెడ్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ కన్నా బాత్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ తగ్గుగా (పల్లముగా) ఉండడంచాలా మంచిది. ఈ బాత్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ బెడ్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ కన్ననూ కనీసం ఆరు ఇంచులు పల్లముగా ఉండడం వలన ఇంకా మంచి ఫలితములు లభించగలవు.

ఒకవేళ తప్పనిసరి పరిస్థితులలో బాత్‌రూమ్‌ను ఉత్తర ఈశాన్య భాగములో అలాగే ఉంచగలిగితే బాత్‌రూమ్‌కు వెళ్ళు ద్వారమును ఈశాన్య భాగములో ఏర్పాటు చేసుకోవడం చాలా మంచిది. అయితే బెడ్‌రూం నుండి బయటకు వెళ్ళు ద్వారమును తప్పనిసరిగా తూర్పు ఈశాన్యములో ఉంచుకోవడం క్షేమము.




ఈబెడ్‌రూమ్‌కు బాత్‌రూమ్ ఉత్తర వాయవ్యమున కలదు. బెడ్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ కన్ననూ బాత్‌రూమ్ ఫ్లోరింగ్ లెవెల్ ఎక్కువ తక్కువ (మెరక, పల్లము) ఉండడం కన్నా సరిసమానముగా ఉండడం మంచిది. ఇలా ఫ్లోరింగ్ లెవెల్ సమానముగా ఉన్నచో వాడుకనీరు బెడ్‌రూమ్‌లోనికి వచ్చు ప్రమాదం ఉంటుంది. కావున బాత్‌రూమ్‌కు మరియు బెడ్‌రూమ్‌కు మధ్యన కనీసం ఆరు ఇంచులు ఎత్తులో చిన్నపాటి అరుగును నిర్మించుకోడం మంచిది. ఈ అరుగు మందం నాలుగు ఇంచులు దాటి ఎక్కువ ఉండనవసరం లేదు. ఈ బాత్‌రూమ్ తలుపును ఎప్పుడూ మూసిఉంచడం మంచిది.

ఒక పుస్తకాన్ని తయారు చేయడమంటే ఎంత కష్టమో కేవలం రచయితకు మాత్రమే తెలుస్తుంది. లేదా రచన విలువ తెలిసిన పాఠకులకు తెలుస్తుంది. ఇతరులు దీని విలువ మరియు ప్రాముఖ్యత తెలుసుకోలేరు. సాధారణంగా పాఠకులు చక్కని విజ్ఞతను కలిగి ఉంటారు. అందుకే రచయిత యొక్క ఇతర రచనల కోసం ఆతృతగా ఎదురు చూస్తుంటారు.

2004వ సంవత్సరంలో శుభవాస్తు పుస్తకం వచ్చినప్పుడు ఒక గొప్ప వాస్తు సిద్ధాంతి నాకు ఫోన్ చేసి ఇంత చెత్త పుస్తకాన్ని ఎందుకు వ్రాశావు! నా జీవితంలో ఇంతటి ఘోరమైన పుస్తకాన్ని నేను ఎప్పుడూ చూడలేదు అని అన్నారు. తరువాత సంవత్సరంలో నాకు ఫోన్ చేసి మిగిలిన పుస్తకాలు ఎప్పుడు వస్తాయని ఎంతో గౌరవంగా మాట్లాడారు. ఆశ్చర్యపోవడం నా వంతు అయింది. నేను అడిగిన ప్రశ్నకు సమాధానంగా మాకు వయస్సు ఎక్కువ, నీకు వయస్సు తక్కువ, కానీ అపారమైన అనుభవాన్ని సంపాదించుకున్నావు అని అన్నారు. ఒక శాస్త్రమును రచించు సమయమున ఎన్నో సాధారణ విషయాలను పరిగణనలోకి తీసుకోవలసి వస్తుంది. అన్నీ విషయాలను క్రోడీకరించి పాఠకుల అమృత హృదయాలను తాకునట్లుగా రచన ఉండాలని నా అభిప్రాయము. అందుకే నేను వ్రాసిన పుస్తకాలను అడిగి మరీ కొనడం జరుగుతున్నది. ఇతర రచనలు ఎప్పుడు వస్తాయని అడిగే పాఠకుల సంఖ్య చాలా అధికమైనది. ఒక రచయితగా ప్రజలు ప్రేమగా ఇస్తున్న ఈ బహుమతులు జీవితంలో సరిపోవా! మీ అభిమాన వాత్సల్యము మరియు ఆశీర్వాదము వల్లనే నేడు మన www.SubhaVaastu.com వెబ్‌సైట్ ప్రపంచంలోనే అత్యంత పెద్దదిగా గుర్తింపు పొందినది. దినమునకు 25 వేల మందిపైన వెబ్‌సైట్‌ను చూడడానికి వస్తున్నారంటే అది కేవలం మీ సహకారము వల్ల మాత్రమే సాధ్యమైనది.

దాదాపుగా 10 సంవత్సరాలుగా ప్రతి e-books ను ప్రజలందరికీ ఉచితంగా అందజేయడం జరిగింది. అయితే నేడు ఒక మాసమునకు దాదాపుగా ఈ వెబ్‌సైట్ యొక్క ఖర్చు 50,000/- రూపాయలు దాటి పోతున్నది. అందువల్ల ఉచితంగా పుస్తకాలను ఇవ్వలేకపోతున్నాము. ఈ పుస్తకము నందలి మిగతా భాగమును చదవలెనన్న మీరు ఈ లింక్ యందలి బ్యాంక్ నందు 9 యు.ఎస్. డాలర్లను కట్టవలసిందిగా తెలుపుటకు బాధగా ఉన్ననూ తప్పడం లేదు. మన రూపాయలలో 400 రూపాయలను బ్యాంక్ నందు జమ చేయగలరు. బ్యాంక్ లింక్ :- http://www.subhavaastu.com/vastu-payments.html

ఎన్నో లక్షలు పోసి www.SubhaVaastu.com ను తయారు చేసిన విషయము మీకు తెలిసినదే. డెస్క్‌టాప్ వాల్‌పేపర్స్ దాదాపుగా 21,650 దాటి పోవడం మీకు తెలుసా. ఈ లింక్ ద్వారా వాల్‌పేపర్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. http://www.subhavaastu.com/wallpapers-section.html

ఇతర వాస్తు పుస్తకాల కొరకు ఈ లింక్‌ను క్లిక్ చేయండి. http://www.subhavaastu.com/free-vastu-ebook-downloads.html

our e-mail is : subhavaastu@gmail.com

త్వరలో భారతదేశంలోని అన్ని బాషల్లోనూ మన వెబ్‌సైట్ విడుదల కాబోతున్నది.

రచయిత
- సురేష్
సెల్ :- 098481 14778.